# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక

జూన్2025
రు. 20/-




## భారత్
## సైనికుల చేతిలో
## బ్రహ్మాస్త్రం

# శిల్పారామంలో ప్రపంచసుందరి పోటీదారులు



International day of yoga

## అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు




# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

జూన్ 2025

సంపుటి -14 సంచిక - 9



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం | 7 |
| పహల్గాం మృతులకు నివాళి | 9 |
| సింధూరం యొక్క ప్రాముఖ్యత | 11 |
| ప్రపంచ సుందరి పోటీలు | 12 |
| వార్తా విశేషాలు | 16 |
| నిరాడంబర కవి మాదిరాజు బ్రహ్మానందరావు | 38 |
| షడ్దర్శనాలు | 41 |
| సంకల్పసూక్తం | 42 |
| బ్రహ్మ ఖండం | 43 |
| జ్ఞాపకాల దొంతరలో | 45 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 46 |
| అహోబిలం | 47 |
| మధురస్వప్నం | 48 |
| కవిత | 49 |
| కె విశ్వనాథ్ తో నా అంతరంగం | 50 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం 2025 జూన్ 2న

2014 లో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజును ఆవిర్భావ దినోత్సవంగా తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం 2025 జూన్ 2న 11 వ వార్షికోత్సవం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా జరిగింది. ఈ రోజు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి గుర్తుగా మరియు రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన వారి త్యాగాలకు నివాళిగా జరుపుకుంటారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రసంగించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో మరియు వారసత్వానికి కృషి చేసిన వ్యక్తులను ప్రభుత్వం సన్మానించింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాధించిన అభివృద్ధి మరియు ప్రగతిని కూడా స్మరించుకున్నారు.

కాంగ్రెస్ హై కమాండ్ కీలక నిర్ణయం .... టీపీసీసీ లో 96 మంది నేతలకు కీలక పదవులు

దాదాపు ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవులను కేటాయిస్తూ కాంగ్రెస్ జాబితాను విడుదల చేసింది. 96 మంది నేతలకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో కీలక పదవులు అప్పగిస్తూ ... తాజాగా 27 మంది నేతలకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 69 మందికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించింది. ఇందులో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చోటు కల్పించారు.

మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే ఆక్సిజన్ మాస్కులే గతి -- పొన్నం ప్రభాకర్

మొక్కలను నాటడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని, మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ సందర్భంగా గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడం వల్లే అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. అమెరికా వంటి విదేశాలలో అయితే ప్రతి ఇంటి ముందు ఇల్లు కట్టడంతో పాటు ఇన్ని పెద్ద పెద్ద చెట్లు ఉండాలి అనే నిబంధన ఉంది. అక్కడ ఎప్పుడు లేకపోయినా అక్కడ ప్రభుత్వాలు జరిమానా విధిస్తాయి. అపార్ట్ మెంట్ అయినా, ఇండిపెండెంట్ ఇల్లు అయినా ఇంటి ముందు, వెనుక చెట్లు ఉండాల్సిందే. మన దేశంలో కూడా అటువంటి చట్టాన్ని తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఉద్యోగుల డిమాండ్లపై క్యాబినెట్ లో చర్చ

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రి వర్గం సమావేశమై ఉద్యోగుల డిమాండ్లపై సుమారు ఐదున్నర గంటలపాటు చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను భట్టి విక్రమార్క, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియాకు వెల్లడించారు.

1. ఉద్యోగులకు రెండు డీఏ లు చెల్లించాలని, ఒక డీఏ ప్రస్తుతం, ఆరు నెలల తరువాత మరో డీఏ చెల్లిస్తామని వెల్లడించారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల బకాయిలను నెలకు రూ 700 కోట్లకు తగ్గకుండా చెల్లిస్తాం. పెండింగ్ బకాయిలను క్లియర్ చేస్తామని అన్నారు. అలాగే ఆరోగ్య భద్రత కు సంబంధించిన ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని మీడియాకు వివరించారు.

ఆంధ్ర ప్రదేశ్:

ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే నాటి విధ్వంసం నుంచి వికాసానికి అడుగులు పడ్డాయి. చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రభుత్వం రూ 14,479,31 కోట్లు వెచ్చించి 82 కేంద్ర ప్రాయోజిత పథకాలకు పునరుజ్జీవం పోసింది. జగన్ సర్కారు పెండింగ్ పెట్టిన బిల్లులన్నీ చెల్లించడంతో పాటు, కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేస్తూ ప్రజలకు ప్రయోజనాలు అందేలా చూస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక గత నెలాఖరు వరకు రూ 17,878. 24 కోట్లను134 కేంద్ర ప్రాయోజిత పథకాల కోసం విడుదల చేసింది.

అనంతవరం ఏడీసీఎల్ పార్కులో వనమహోత్సవం --- ఏపీ సీఎం చంద్రబాబు

నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నామని, ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నా-మని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రాష్ట్రాల లోని ప్రభుత్వాలు ఎక్కడెక్కడ ఎన్ని చెట్లు నాటాలో ప్రజ-లకు చట్టం రూపంలో తీసుకు వస్తే, ఈ శ్రమ ప్రభుత్వానికి తగ్గి, ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తిస్తారు. అప్పుడు వాతావరణ కాలుష్యం ఏర్పడదు కదా! దేశంలో ప్రభుత్వం ఇటువంటివి తీసుకువచ్చి, సరిగ్గా నిర్వహించని వారికి తగిన జరిమానా వేయాలి అని చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది.

మంగినపూడి బీచ్ ను 100 శాతం సుందరీకరిస్తాం --- మంత్రి కందుల దుర్గేష్

మచిలీపట్నం మంగినపూడి వద్ద మసులా బీచ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దుర్గేష్ .. బీచ్ వద్ద ఏర్పాటు చేసిన అమరావతి ముఖ ద్వారాన్ని ప్రారంభించి 100 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించి, వేడుకను ప్రారంభిం చారు.

గేట్ వే ఆఫ్ అమరావతి కి బందరు వేదిక కానుంది. వచ్చే ఏడాది పోర్టు, హార్బర్ అందుబాటులోకి రానున్నా-యి. దీనికి స్వదేశీ దర్శన్ కింద నిధులు కేటాయించి, పర్యాటక రంగ అభివృద్ధికి సహకారం అందిస్తే జిల్లాలో జిల్లాలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

ప్రభుత్వం పర్యాటక రంగం ఏర్పాటు చేయడమే కాక, అక్కడకు వచ్చిన ప్రజలకు తగిన భద్రత(సెక్యూరిటీ) కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జాతీయ వార్తలు :

చినాబ్, అంజీ వంతెనల ప్రారంభం

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి ) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించా-రు. కట్రా - శ్రీనగర్ వందే భారత్ రైళ్లనూ ప్రధాని ప్రారంభించారు. అవి శనివారం నుండి ప్రజలకు అందుబా-టులోకి వచ్చాయి. రూ 46,000 కోట్ల ప్రాజెక్టులకు కట్రా లో మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చినాబ్ వంతెన నిర్మాణం సాకారం కావడం వెనుక ఉన్న శ్రమ, ఇంజనీరింగ్ నైపుణ్యంపై ప్రజలకు తెలియ జేసేందుకు కౌర్ లో రూపొందించిన మ్యూజియాన్ని సైతం మోడీ ప్రారంభించారు. ఆపరేషన్ సింధూర్ అనంతరం ప్రధాని తొలిసారిగా జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడం వల్ల, భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

తలపై తుపాకీ గురి పెట్టిన పాకిస్థాన్ తో చర్చలుండవ్ -- కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్

అమెరికాలో పర్యటిస్తున్న పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశిథరూ-ర్ ... తలపై గురిపెట్టిన పాకిస్థాన్ తో చర్చలు ఉండబోవని, తన భూభాగంలోని ఉగ్రవాద శక్తులను ఆ దేశం నియంత్రించకపోతే, భారత్ ఇప్పటిలాగే మళ్ళీ దాడులు చేస్తుందని హెచ్చరించారు. అమెరికా అధ్యక్ష పదవిపై భారత దేశానికి అపారమైన గౌరవం ఉంది, కానీ ఢిల్లీ ఎప్పుడూ ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ విషయంలో ఎవరినీ మధ్యవర్తిత్వం చేయాలని కోరలేదు. ఎవరూ యుద్ధం ఆపాలని చెప్పాల్సిన అవసరం లేదని, పాక్ ఉగ్ర వాద భాషను ఉపయోగించినంత కాలం .. మేం బల ప్రయోగ భాషను ఉపయోగిస్తాం. కాల్పుల విరమణ కోసం మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని శశిథరూర్ స్పష్టం చేశారు.

ప్రపంచంపై నా బలమైన ముద్ర వేసాం... మోదీ

అందరితో కలిసి .. అందరి అభివృద్ధికి .. అందరి విశ్వాసం అందరి కృషితో అనేదే తమ పాలనను నిర్దేశించే మూల సూత్రమని ప్రధాని మోడీ అన్నారు. మొత్తం ప్రధానిగా పగ్గాలు చేపట్టి సోమవారానికి 11 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా విజయాలను 11 ఏళ్ళ సేవ పేరుతో ఎక్స్ ద్వారా ఆయన పంచుకున్నారు.

11 ఏళ్ల పాలనలో దేశం అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదగడంతో పాటు, వాతావ-రణ మార్పులు, డిజిటల్ నవ కల్పనలు వంటి అంశాల్లో ప్రపంచ వేదికపైన బలమైన ముద్ర వేసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

అంతర్జాతీయ వార్తలు :

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 12 దేశాల పౌరులు అమెరికాలో ప్రవేశించకుండా నిషేధం విధించారు. ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ (బర్మా ) చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లిబియా, సోమాలియా, సూడాన్, యెమెన్ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులపై ట్రంప్ బుధవారం సంతకం చేశారు. సోమవారం నుంచి ఈ నిషేధాజ్ఞలు అమల్లోకి వస్తాయి.

యుద్ధంలోనే అతిపెద్ద డ్రోన్ దాడి --- 479 డ్రోన్లతో ఉక్రెయిన్ పై విరుచుకుపడ్డ రష్యా

ఉక్రెయిన్ పై వందలకొద్దీ డ్రోన్లను రష్యా ప్రయోగించింది. తాజాగా ఈ మూడేళ్ళ యుద్ధంలో ఎన్నడూ లేనంతగా .. 479 డ్రోన్లతో ఉక్రెయిన్ పై విరుచుకు పడింది. దీంతో పాటు 20 క్షిపణులను కూడా తమ దేశంపై ప్రయోగించినట్లు, మధ్య, పశ్చిమ ప్రదేశాలను ఇవి లక్ష్యంగా చేసు కొన్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు రష్యాదాడుల్లో 12,000 మంది ఉక్రెయిన్ వాసులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐరాస గణాంకాలు వెల్లడిస్తున్నా-యి. రష్యా మాత్రం తాము కేవలం సైనిక స్థావరాలనే లక్ష్యంగా చేసుకొన్నట్లు చెబుతోంది.

అక్రమ వలసదారుల అరెస్టుతో రగులుతున్న లాస్ ఏంజెల్స్

అక్రమ వలసదారుల అరెస్టుతో మూడోరోజైన ఆదివారం వేలమంది జనం అమెరికాలోని లాస్ ఏంజెల్స్ నగరంలో  నిరసనల పర్వం కొనసాగిస్తున్నారు. అత్యంత కీలకమైన జాతీయ రహదారిని దిగ్బంధించారు. స్వీయ డ్రైవింగ్ కార్లకు నిప్పు పెట్టారు. అల్లర్లను అణచివేసేందుకు నేషనల్ గార్డులను ట్రంప్ ప్రభుత్వం మోహరించడంతో ప్రజల్లో మరింత ఆగ్రహం పెల్లుబికింది. అల్లర్లను అడ్డుకునేందుకు పోలీసులు భాష్ప వాయువు, రబ్బర్ బుల్లెట్లను, చెవులు చిల్లులు పడేలా శబ్దాలను ప్రయోగించారు. 40 లక్షల మంది జనాభా ఉన్న లాస్ ఏంజెల్స్ లోని డౌన్ టౌన్ అల్లర్లకు కేంద్ర స్థానంగా నిలిచింది.

ప్రస్తుతం F1 వీసాలపై భారతీయులకు పూర్తిగా నిషేధం విధించబడలేదు. అయితే అమెరికా స్టూడెంట్ వీసా నిబంధనలు కఠినతరం చేయబడ్డాయి. అలాగే కొన్ని అదనపు ఆంక్షలు విధించబడ్డాయి. ప్రస్తుతం కొత్త వీసా ఇంటర్వ్యూలు నిలిపివేయడం జరిగింది. F, M మరియు J వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంట-ర్వ్యూ లను షెడ్యూల్ చేయవద్దని ఆదేశించింది.  తనిఖీలు కఠిన తరం చేసారు. సోషల్ మీడియా ప్రొఫైల్స్ మరియు ఇతర భద్రతా అంశాల తనిఖీలను మరింత కఠిన తరం చేశారు. విద్యార్థులు మాత్రం ఎప్పటికప్పుడు US వీసా నిబంధనలు మరియు పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్ డేట్ లను తెలుసుకుంటూ ఉండాలి.

ఇక్కడ భారతీయులు ముఖ్యంగా తెలుసుకోవలసింది ... మన విద్యార్థులు అమెరికా వెళ్లి డాలర్లు సం-పాదించలేక పోయాం అనే కలలు కనడం మానేయండి. అమెరికాలో డాలర్లు మాత్రమే సంపాదించుకో గలరు. అసలు మన జీవితంలో పొందే సుఖ సంతోషాలకు గాని,  ఆప్యాయతకు గాని, తల్లిదండ్రుల ప్రేమకు గాని పొందలేక ఏకాకులై పోతున్నారనడంలో సందేహంలేదు. గొడ్డు చాకిరీ చేసుకుంటూ, బతుకు వెళ్లదీస్తు-న్నారు. ఎందుకంటే అందరి తల్లిదండ్రులు పిల్లల దగ్గరకు వచ్చి ఉండలేరు. అమెరికాలో రోడ్లు, భవనాలు, కార్లు, డాలర్ల సంపాదన మాత్రమే ఉంటుంది. మన దేశంలోని తెలివైన వారంతా పురోహితులతో సహా అమెరికా లాంటి దేశాలకు వెళ్లి ఉండడంతో, మనం దేశం సరస్వతీ పుత్రు-లను తయారు చేసి, విదేశాలకు అందిస్తుంటే ఆ దేశాలను అభివృద్ధి చేసిన వాళ్ళం అవుతున్నాం. మన దేశానికి మన జ్ఞాన సంపదను ఉపయోగించు-కోలేక పోతున్నాము. కష్టపడి చదివించిన తల్లిదండ్రులు, బంధుమిత్రులు ఒంటరివార్రై పోతున్నారు. మన సంపదను మనమే ఉపయోగించుకుని, మన దేశాన్ని అభివృద్ధి చేసుకుందామా? ఒక్కసారి ఆలోచించండి!



సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



4 కోట్ల తెలంగాణ ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణను అభివృద్ధి పథంవైపు నడిపించడంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న చర్యలు అనుసరిస్తున్న ప్రణాళికలను వివరించారు.

తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గౌరవ పురస్కారాలు అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభసందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో కోటి రూపాయల నగదు పురస్కారాలను ముఖ్యమంత్రి వారికి అందించారు.

తెలంగాణ ఉద్యమంలో తమ కలం, గళంతో ప్రజలను చైతన్య పరిచిన కళాకారులు, సాహితీ ప్రముఖులు అందెశ్రీ, ఎక్కా యాదగిరి రావు, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి, దివంగత గూడ అంజయ్య (వారి తరపున కుమార్తె గూడ దేవనళిని), స్వర్గీయ గద్దర్ (వారి తరపున సతీమణి జి.విమల), విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కూమార్తె సుప్రజ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ నగదు పురస్కారాలను అందుకున్నారు.

బండి యాదగిరి కుటుంబ సభ్యులు అందుబాటులోకి రాలేని కారణంగా వారికి ప్రకటించిన పురస్కారం అందజేయలేదు. అలాగే గతంలో ప్రకటించిన కాళోజీ నారాయణ రావు పురస్కారాన్ని ప్రముఖ రచయిత, సాహిత్యకారుడు నలిమెల భాస్కర్ కి అందించారు.

2047 నాటికి దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో పారదర్శకమైన పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించడానికి ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలన్న ఆంకాక్షను వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జపాన్ కితాక్యుషూ

మేయర్ కజుహిసా టక్యాచీ రాష్ట్ర అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలను ఉద్దే-శించి ప్రసంగించారు.



"దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఆ దిశగానే తెలంగాణ రైజింగ్ 2047 భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. వచ్చే పదేళ్లలో 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం.

ఇది నల్లేరుపై నడక కాదని తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలే ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం. ప్రజల ఆలోచనలే ఆచరణగా ముందుకు వెళుతున్నాం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ వేదికగా మార్చుతూ, ప్రపంచవ్యాప్తంగా వందకుపైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు హాజరైన భారత్ సమ్మిట్ నిర్వహణ, తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో మన సంస్కృతి, చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటాలన్న లక్ష్యంతో 72 వ మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ వంటి అంశాలను చెప్పారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలం-గాణను, హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి మూసీ పునరుజ్జీవం పథకం, భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, మెట్రో రైలు విస్తరణ ప్రణా-ళికలు, విమానాశ్రయాలు, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలను తెలిపారు.

ప్రజా ప్రభుత్వ లక్ష్య సాధన కోసం ప్రధానంగా మహిళలు, రైతు సంక్షేమం, యువత, విద్య, వైద్య రంగాల్లో ఇప్పటివరకు సాధించిన ప్రగతిని వివరిస్తూ భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరించారు.

సామాజిక తెలంగాణ కోసం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి సామాజిక తెలంగాణ నిర్మాణానికి తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్రానికి మద్దతుగా తెలంగాణ నిలిచింది. పహల్గామ్ దాడుల ఘటనలో భారత సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ మద్దతుగా నిలిచిన అంశాన్ని ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు.

# పహల్గాం మృతులకు అర్ధవంతమైన నివాళి ---
## గర్జన గా మారిన పహల్గాం గాయం

పహల్గాం మృతులకు అర్ధవంతమైన నివాళి అర్పించాలని యావత్ భారత దేశ ప్రజలు ఆగ్రహావేశాలకు లోనై బాధాతప్త హృదయాలతో మోదీ ప్రభుత్వం పాక్ పై ఎప్పుడు విరుచుకు పడుతుందా ? అని ఎదురు చూసారు ప్రజలంతా. ఇంకా మోడీ ఏమీ చేయలేదు , అంటూ విమర్శలు గుప్పించిన వారు లేకపోలేదు. సింధూరం ప్రారంభం కాకముందే విడుదలైన మన చైతన్యం మే నెల పత్రికలో ఎడిటోరియల్ చూశారా?

మన చైతన్యం మే నెల పత్రిక లో ఎడిటోరియల్ చదవని వారి కోసం ...

140 కోట్ల మంది ప్రజల్లో రగులుతున్న మంటలు

మా భారత దేశంలో అడుగు పెట్టేందుకే ఎంతో ధైర్యం ఉండాలి. అందులోనూ మా భారతీయుల ప్రాణాలను తీసేసి మీరు బతికేద్దా మనే? ఏమనుకుంటున్నారో! ఈ భారతీయులంతా పిచ్చివాళ్ళు. కులాలంటూ, మతాలంటూ, పదవులంటూ కొట్టుకు ఛస్తారు. పైగా ప్రేమ, శాంతి, ధర్మం, నీతి, నిజాయితీ అనుకుంటూ బతికేస్తా రు. మన జోలికి ఎవ్వరూ రారులే, అనుకుంటున్నారేమో! ఒక కుటుంబంలో 4 గురు ఉన్నా, 10 మంది ఉన్నా తిట్టుకుంటాం, కొట్టుకుంటాం, తన్నుకుంటాం. కానీ బయట వారు ఎవరైనా మా ఆస్తుల జోలికి గాని, కుటుంబం జోలికి గాని రానంతవరకే! ఎవరైనా వచ్చారా? కుటుంబం అంతా ఏకమై పోతాము. అలాగే మా దేశంలోని ప్రజలు కూడా అంతే. దేశంలోని భారతీయులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులంతా ఒకే త్రాటిపై నిలబడి, అవతలి వారి అంతు చూస్తాము. రామాయణ భారతాలు చదువుకుంటూ వీళ్ళు బతికేస్తా రు, వీళ్ళని ఏమైె నా చేయవచ్చు అనుకుంటున్నారా? ఖబడ్దా ర్! రామాయణంలో ధర్మపాలకుడై న శ్రీరాముడే రావణాసురుడ్ని వధించాడు. అక్కడ శ్రీరాముడు రావణాసురుడనే రాక్షసుడ్ని చంపలేదు. వాడిలో ఉండే రాక్షసత్వాన్ని చంపేశాడు. అలాగే భారతంలో శ్రీకృష్ణు డు శిశుపాలుడిని 100 తప్పుల వరకు సమయాన్ని ఇచ్చి కాశాడు. తరువాత ఇక వధించాడు. కానీ వదల్లేదు. అలాగే కౌరవ, పాండవ కురుక్షేత్రం కూడా అలాగే జరిగింది. అన్యాయంగా వచ్చి, మా ప్రజల్ని చంపేద్దాం , మా భూముల్ని ఆక్రమించేద్దాం అనుకునే, ప్రపంచంలోని దేశాలన్నిటికీ భారతీయులంతా చైతన్యం సంకల్పబలం ద్వారా చెప్పేదేమనగా! ఏ సమస్య వచ్చినా, ఈ ఒక్క భారత దేశంలో నివసిస్తున్న ప్రజలు మాత్రమే కాదు ప్రపంచ దేశాల్లో ఉన్న భారతీయులంతా ఏకమై పోరాడతారు ఖబడ్దా ర్! అని భారతీయుల గొంతులన్నీ ముక కంఠంతో ఏకమై గొంతెత్తిఅరుత్తి స్తున్నారు. ప్రతి ఒక్క భారతీయుడు బాధాతప హృదయంతో తల్లడిల్లుతూ , ఆదేశంపై విరుచుకు పడ్డారు .

ఇక పహల్గాం లో ఇంత మంది చనిపోతే, మోదీ ప్రభుత్వం ఏదో చేస్తుంది అనుకుంటే ఏమీ చేయలేదని తీవ్ర విమర్శలు కూడా ప్రజల్లో వెల్లువెత్తున్నాయి. ఏదో చేస్తామని ప్రజల ముందు ప్రగల్భాలు పలికిన మోదీ బీహార్, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ ఇలా శంఖుస్థాపనలు, అవీ అంటూ తిరుగుతున్నారని రకరకాల విమర్శలు ఓ పక్క వస్తూనే ఉన్నాయి . మా దగ్గర ఇన్ని బాంబులు ఉన్నాయి అంటూ యుద్ధానికి వాళ్ళ దగ్గర ఏమేమి ఉన్నాయో పాకిస్తాన్ వాళ్ళు ప్రగల్భాలు, చూపిస్తూ , రాముడి స్థానంలో మా మసీదును నిర్మిస్తామని, ఓపెన్ గా అక్కడ ఒక రాజకీయ నాయకురాలు అలా చెప్పడం... అది చేస్తాం , ఇది చేస్తాం అని మన మోదీ ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చుందా? దానికి దీటుగా మోదీ ప్రభుత్వం పక్కా వ్యూహంతో వెడుతోంది అనుకోవాలి. మోడీ యుద్ధానికి మేం సిద్ధం అని తయారయ్యి, సైనికులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి, పాకిస్తాన్, వాళ్ళ ఆయుధాలు, వారి దగ్గర ఉన్న ఆస్తులు, శక్తి అంతా పూర్ క్తి అతి య్యి, అలసి పోయేవరకు

యుద్ధం చేయించి, పరుగుపెట్టించి అలసి పోయి విశ్రాంతి తీసుకుని అలసి పో-యేలోపున, ప్రపంచ దేశాలన్నిటిని కూడక-ట్టు కుని, అన్ని రకాల శక్తులను కూడగట్టు కుని, మన దేశంలో వివిధ ప్రాంతాల్లో నక్కి ఉన్న ఉగ్రవాదులను కూడా ఏరి, ప్రపంచ-మంతా కలుపుకుని ఒక్కటై, కూకటి వేళ్ళతో ఉగ్రవాదులనే వాళ్లు లేకుండా, ఎదురు దెబ్బ కొట్టి, ప్రపంచ-మంతా సంతోషంగా ఉండే ఏర్పాట్లు చేస్తున్నాడని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ విధంగా ప్రపంచమం-తా సంతోషంగా ఉండే విధంగా చేయడమే, మన రామాయణ భారతాలు మన భారతీయులకు నేర్పినవి.






ఇప్పుడు చెప్పండి. మన పత్రిక-లో రాసిన-ట్లుగానే 140 కోట్ల మంది భారతీయు-లు ఒక్క ప్రధాని మోదీ మాటే వేదం అన్నట్లుగా నడిచారా? లేదా? ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వారి తడాఖా ఎలా ఉంది? మన పత్రికలో వ్రాసినట్లుగానే దేశం అంటే భార-తీయులకు అంత ప్రేమ.

పుతిన్ మాటే తూటా!

ఉగ్రవాదులను క్షమించడం దేవుని ఇష్టం. కానీ ఉగ్రవాదులను వాళ్ళ దేవుడి దగ్గరకు పంపడం మన ఇష్టం -- వ్లాదిమిర్ పుతిన్.

# సింధూరం మొక్క ప్రాముఖ్యత

ప్రాముఖ్యతజమ్మూ కాశ్మీర్, పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడి చేసింది. దీనికి ప్రతిగా భారత సైన్యం చేపట్టిన ప్రతీకార చర్యకు 'ఆపరేషన్ సింధూర్' అనే పేరు ఇవ్వడం ద్వారా ఆ పేరు దేశవ్యాప్తంగా మాత్రమే కాక, ప్రపంచవ్యాప్తంగా కూడా చర్చాగా మారింది.



సింధూరం అనే పదం భారతీయ సాంప్రదాయంలో ఎంతో ప్రాధాన్యత కలిగినది. సనాతన హిందూ మతంలో సింధూరంకి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. దేవుడి పూజ మొదలైన వాటిలో సింధూరం ప్రత్యేకంగా ఉపయోగిస్తారు. దేవతల అలంకరణలోనూ, ఆచారాల్లోనూ సింధూరానికి ప్రత్యేక స్థానం ఉంది. భారతీయ సంస్కృతిలో సింధూర రంగు శక్తి, పోరాటానికి చిహ్నంగా పరిగణిస్తారు. వివాహిత మహిళలు సింధూరం నుదిటిన తిలకంలా పెట్టుకోవడం తప్పనిసరిగా భావిస్తారు. సాంప్రదాయానికి ప్రతీక అయిన సింధూర్ మొక్క, పర్యావరణ పరిరక్షణలో కూడా తనదైన పాత్ర పోషిస్తోంది. సింధూరం యొక్క గొప్పతనం ఉగ్రవాదులకు తెలియదు... కానీ భారత సైన్యం వారికి అది చాటి చెప్పింది. పహల్గాం ఉగ్రదాడిలో, ఉగ్రవాదులు... వివాహిత మహిళల భర్తలనే లక్ష్యంగా తీసుకుని హత్యలకు పాల్పడ్డారు. ఇది తీరని మానవీయ దుర్మార్గమే కాక, వారి జీవితాల్లో సింధూరంను దూరం చేశారు. ఈ దాడికి ప్రతిగా, భారత సైన్యం చేపట్టిన ప్రతీకార చర్యకు "ఆపరేషన్ సింధూర్" అనే నామకరణం చేసింది. ఇది కేవలం ఓ సైనిక చర్య మాత్రమే కాదు... భారతీయ సంస్కృతి, ఆడబిడ్డల గౌరవం, సింధూర శక్తిని తెలియజేసే సంకేతాత్మక చర్యగా మారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని తన నివాసంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సింధూరపు మొక్కను నాటారు. ఇటీవల గుజరాత్‌లోని కచ్ జిల్లాలో పర్యటించినప్పుడు, 1971 యుద్ధ సమయంలో ధైర్యం చూపిన మహిళలు ఆయనను కలిశారు. వారు ఆయనకు ఈ మొక్కను బహూకరించారు. సింధూరం మొక్కకు శాస్త్రీయ నామం Bixa orellana. ఈ మొక్క దక్షిణ అమెరికా, మధ్య అమెరికా వంటి ప్రాంతాల్లో సహజంగా పెరుగుతుంది. ఇది ప్రస్తుతం భారతదేశం, ఫిలిప్పీన్స్ వంటి ఉష్ణమండల ప్రాంతాల్లో కూడా పెరుగుతుంది. దేశంలో ఈ మొక్కను సింధూరి మొక్క లేదా లాట్కన్ మొక్క అని పిలుస్తారు. ఇది ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల్లో పెరుగుతుంది. సింధూరం మొక్క యొక్క విత్తనాలపై ఉండే ఎర్ర రంగు పదార్థం అన్నాట్టో అని పిలవబడుతుంది. ఇది సహజ రంగు పదార్థంగా ఉపయోగించబడుతుంది మరియు ఆహార రంగు, కాస్మెటిక్ రంగు, ఫార్మాస్యూటికల్ రంగు వంటి అనేక పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. అంతేకాకుండా ఈ మొక్కను సహజ రంగుల తయారీలో కూడా ఉపయోగిస్తారు.

# 72 వ ప్రపంచ సుందరి పోటీలు

**72 వ ప్రపంచ సుందరి పోటీలు మే 31 న హై టెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో న జరిగాయి. ఈ పోటీలలో 108 దేశాల సుందరీమణులు పాల్గొన్నారు. ఈ పోటీలు మన దేశంలో జరగటం ఇది మూడవసారి.**




**అంతకు ముందు 1996 మరియు 2023 లో జరిగాయి.**

సరూర్ నగర్ లోని విక్టోరియా మెమోరియల్ హోమ్ ను 107 మంది మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సందర్శించారు. 1903 సంవత్సరంలో ఆరవ నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ బహదూర్ నిర్మించిన ఈ అద్భుత విక్టోరియా హోమ్ లో ప్రస్తుతం ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల నడుస్తోంది. ఈ విక్టోరియా హోమ్ ను సందర్శించిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ హోమ్ లో ఉండే విద్యార్థులతో సమావేశమయ్యారు. హోమ్ లోని పిల్లలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ లాబ్ ను కంటెస్టెండ్ ప్రారంభించారు. హోమ్ ను సందర్శించిన వారిలో యూరప్ కు చెందిన 33 దేశాల కాంటెస్టర్లు, అమెరికా 20, కరీబియన్ 9, ఆఫ్రికా 23 ఆసియాదేశాలకు చెందిన 22 మంది కాంటెస్టర్లు ఉన్నారు.



## హైదరాబాద్ లోని శిల్పారామంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు

హైదరాబాద్ లోని శిల్పారామాన్ని మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించారు. వారికి సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. శిల్పారామంలో పర్యటిస్తూ అక్కడి కళా వస్తువులను తిలకించారు. బతుకమ్మ, కోలాటం ఆడారు. కాగా మే నెల 10న ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీలు మే నెల 31 వరకు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అధికారులు వారికి చూపించారు.










పోటీల ముగింపు దగ్గరకు  వచ్చే సమయానికి టాప్ 8 లో మిస్ బ్రెజిల్. మిస్ నమీబియా, మిస్ ఫిలి-పీన్స్, మిస్ ఉక్రెయిన్, మిస్ మార్టినిక్, మిస్ పోలండ్, మిస్ ఇథియోపియా మరియు మిస్ థాయిలాండ్ నిలిచారు. ఆ తర్వాత జరిగిన ఎలిమినేషన్ లోమిస్ మార్టినిక్, మిస్ పోలండ్, మిస్ ఇథియోపియా












మరియు మిస్ థాయిలాండ్ టాప్ 4 లోకి వచ్చారు. చివరకు మిస్ మార్టినిక్ 3వ రన్నర్ అప్ గా, మిస్ పోలండ్ 2 వ రన్నర్ అప్ గా, మిస్ ఇథియోపియా మొదటి రన్నర్ అప్ గా నిలిచారు. మిస్ వరల్డ్ కిరీటాన్ని మిస్ థాయిలాండ్ అయిన సుచాటా చువాంగ్ శ్రీ దక్కించుకున్నారు.

జెక్ రిపబ్లిక్ కు చెందిన క్రిస్టినా పైస్కోవా మిస్ వరల్డ్ కిరీటాన్ని కొత్త మిస్ సుందరిగా ఎన్నికైన సుచాటాకు అలంకరించారు. ఈ పోటీలు హైదరాబాద్ లో జరగటం మనందరికీ గర్వకారణం. మన దేశం తరపున పోటీలో దిగిన నందినీ గుప్త టాప్ 20 లోకి మాత్రమే రాగలిగారు.

బాలీవుడ్ యాక్టర్ సోను సూద్ ఈ పోటీలలో ఒక జడ్జి గా వ్యవహరించారు. ఆయనకు ఈ పోటీల గ్రాండ్ ఫినాలే లో, 'మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు' లభించడం ముదావహం.

# వార్తా విశేషాలు

## భారత  చెస్ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద




భారత  చెస్ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద రొమేనియాలోని బుకారెస్ట్‌లో జరిగిన సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ లో తన సత్తా నిరూపించారు. అలిరేజా ఫిరోజ్జా, మాక్సిమ్ వాచియర్ లాగ్రేవ్‌లపై జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో ప్రజ్ఞానంద విజయం సాధించాడు. తొమ్మిది రౌండ్లలో ముగ్గురు ఆటగాళ్ళు 5.5 పాయింట్లతో టై అయ్యారు. ఇది త్రీ-వే ప్లేఆఫ్‌కు దారితీసింది. అయితే, మూడవ గేమ్‌లో వాచియర్-లాగ్రేవ్‌పై ప్రజ్ఞానంద ఎత్తులకు పై ఎత్తు వేయడంతో విజయం దక్కించుకున్నాడు.

## నీరజ్ చోప్రా - 90 మీటర్ల మార్క్




భారత టాప్ అథ్లెట్, జావెలిన్ త్రో క్రీడాకారుడు నీరజ్ చోప్రా చరిత్ర సృష్టించాడు. కెరీర్‌లో మొదటిసారిగా 90 మీటర్ల మార్క్ ను అందుకున్నాడు. దోహా డైమండ్ లీగ్-2025 జావెలిన్ త్రో కాంపిటీషన్‌లో తన బల్లేన్ని 90.23 మీటర్ల దూరం విసిరాడు. తద్వారా తన వ్యక్తిగత రికార్డును మరింత మెరుగుపర్చుకున్నాడు. దీంతో చోప్రాపై ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి.

## కోర్టు మేనేజర్ల విధులకు సంబంధించి నిబంధనలు



జస్టిస్ బీఆర్ గవాయ్

కోర్టు మేనేర్ల విధులకు సంబంధించి నిబంధనలు రూపొందించాలని లేదా సవరించాలని.. అవి మూడు నెలల్లో ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించాలని అన్ని హైకోర్టులను సుప్రీంకోర్టు ఆదేశించింది. న్యాయమూర్తులు తమ పరిపాలన విధులు నిర్వహించడంలో సహాయంగా ఉండేందుకు కోర్టు మేనేజర్ల వ్యవస్థ ఏర్పాటుపై మొదటిసారి 13వ ఆర్థిక సంఘం ప్రతిపాదించింది. జిల్లా కోర్టులు, హైకోర్టుల్లో వీరిని నియమించాలి. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం 2018 నాటి అస్సాం నిబంధనలు మోడల్‌గా తీసుకుని అన్ని హైకోర్టులు నియమాలు రూపొందించాలని ఆదేశించింది.

## విద్యను వ్యాపారంగా మార్చడాన్ని దేశం సహించబోదు




విద్యను వ్యాపారంగా మార్చడాన్ని దేశం సహించబోదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ అన్నారు. కొత్త ఢిల్లీలోని జైపురియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వార్షిక స్నాతకోత్సవంలో ఈ రోజు ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యతో ....ఆరోగ్యం , డబ్బు సంపాదనకే కాకుండా సమాజానికి తిరిగి ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. నాణ్యమైన విద్యను ఆయా సంస్థలు అందించటం ద్వారానే సమ సమాజ స్థాపన జరుగుతుందన్నారు.

## హౌరా డివిజన్ శతాబ్ది ఉత్సవాలు

భారతీయ రైల్వేలోని హౌరా డివిజన్ శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటోంది. 1925 ప్రారంభమైన ఈ డివిజన్ సేవలు వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హౌరా-న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ ను ప్రత్యేకంగా అలంకరించారు... ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగుల అవిశ్రాంత కృషిని, భారత రైల్వేల పురోగతిని రైల్వే అధికారులు గుర్తు చేసుకున్నారు...




## నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ- ఆధార్ ఆధారిత ప్రామాణీకరణ

వివిధ పోటీ పరీక్షలు నిర్వహించే నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీకి అభ్యర్థుల గుర్తింపును స్వచ్ఛందంగా గుర్తించడానికి, ఆధార్ ఆధారిత ప్రామాణీకరణను నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. పరీక్ష నిర్వహణ పరంగా నెలకొనే సమస్యలను ఇది పరిష్కరిస్తుందని, పరీక్షలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి కూడా దోహదపడుతుందని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఇటీవల పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్ర ప్రభుత్వం నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీకి ఆధార్ ఆధారిత ప్రామాణీకరణను నిర్వహించడానికి అనుమతి ఇచ్చింది



## భూ సర్వేకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు



దేశాభివృద్ధికి, వికసిత్ భారత్ సాధనకు ఎంతో ముఖ్యమైన భూ సర్వేకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందించటం హర్షణీయమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, భూ సర్వే శాఖల ఆధ్వర్యంలో జరిగిన కార్యశాలలో ఈ రోజు మంత్రి మాట్లాడుతూ...2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందాలంటే ఈ రీసర్వే ప్రక్రియ తప్పనిసరి అని అన్నారు. ఆర్థిక సంస్కరణలు, నిధుల విడుదల కోసం ఈ సర్వే తప్పనిసరి అని పేర్కొన్నారు

## భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సు



భూభారతి చట్టం ద్వారా రైతులకు భూహక్కులతో పాటు భరోసా కల్పిస్తున్నామని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా కుంటాలలో భూభారతి చట్టంపై నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ - సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. తెలంగాణలోనే కాకుండా దేశ వ్యాప్తంగా భూ భారతి చట్టం మోడల్‌గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని మంత్రి వివరించారు.

## ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర




భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా నిరూపించామని కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ..... ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో శాసన సభ్యులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని కిషన్‌రెడ్డి పిలుపునిస్తూ...
వాయిస్: కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

## ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పౌరసరఫరాలశాఖ మంత్రులు నాదెండ్ల మనోహర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. హైదరాబాద్ లోని ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాలశాఖ భవన్‌లో ఇరురాష్ట్రాల మంత్రులు శుక్రవారం సమావేశమయ్యారు అనంతరం నాదెండ్ల మనోహర్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఇరు రాష్ట్రాల పౌరసరఫరా విధానాలు, సాంకేతికత, అంతర్రాష్ట్రాల మధ్య ధాన్యం అక్రమ రవాణా కట్టడి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించామన్నారు. కాకినాడ నుంచి ఫిలిప్పిన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతి చేస్తున్నామని అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలపై చర్చించామని తెలిపారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ లో ఉన్న ఏపీ సివిల్ సప్లై భవన్‌ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నారని తెలిపారు.



## ప్రొఫెసర్ మాధవీలతకు సీఎం, గవర్నర్ అభినందనలు




ప్రపంచంలోనే అతి ఎత్తైన చినాబ్ రైల్వేవంతెన నిర్మాణంలో రాష్ట్రానికి చెందిన మహిళా ఇంజినీర్, ప్రొఫెసర్ మాధవీలత పాలుపంచుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఆమె పేరు ప్రొఫెసర్ మాధవి లత ఆమె ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (IISC)లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు మరియు సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్‌కు చైర్‌పర్సన్‌గా ఉన్నారు.

ఆమె పరిశోధనా ప్రాంతం: భూకంపం జియోటెక్నికల్ ఇంజనీరింగ్ జియోసింథటిక్స్ మరియు రాక్ ఇంజనీరింగ్

పిప్రొఫెసర్ మాధవి లత ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత జర్నల్స్ లో 70+ పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆమె 2016 నుండి 2022 వరకు ఇండియన్ జియోటెక్నికల్ జర్నల్ కు ఎడిటర్ గా కూడా ఉన్నారు. ఆమె 2022 లో భారతదేశంలోని టాప్ 75 మహిళల జాబితాలో చేర్చబడింది మరియు 2024 లో ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ యొక్క 'ఫెలో' గా ఎన్నికయ్యారు.

చీనాబ్ నదిపై రైల్వే వంతెన నిర్మాణంలో మాధవి లత పాత్రకు ఆమె హృదయంలో ప్రత్యేక స్థానం ఉంది, ఈ కార్యక్రమంలో అనేక మంది ఇంజనీర్లు పాల్గొన్నారు.

వంతెన యొక్క చాలా సంక్లిష్టమైన పునాది, నిర్మాణం మరియు భద్రతకు ఆమె బాధ్యత వహించారు. కొండచరియలు విరిగిపడటం మరియు కొండచరియలు విరిగిపడటం సంభవించే ప్రాంతాలు, ఎత్తైన లోయలలో గాలి వేగం వంటి అన్ని ఇబ్బందులను ఆమె సైన్స్, పట్టుదల మరియు దృఢ సంకల్పం సహాయంతో అధిగమించింది.


ఈ ప్రాజెక్టులో 17 సంవత్సరాలు నిరంతరం పని చేయడం ద్వారా, ఆమె భారతీయ రైల్వేలకు మరియు మొత్తం దేశానికి గర్వకారణంగా నిలిచింది.

దేశ నిర్మాణంలో మాధవీలత భాగస్వామి కావడం స్ఫూర్తిదాయకమని 'ఎక్స్' వేదికగా ఆయన అభినందించారు. చినాబ్ రైల్వే వంతెన నిర్మాణంలో మాధవీలత భాగస్వామి కావడం తెలుగువారందరికీ గర్వకారణమని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అమృత్ భారత్ భారత్ స్టేషన్ల పథకం

రాజస్థాన్ పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పునరుద్ధరించిన 103 రైల్వే స్టేషన్లను ఈ రోజు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని 86 జిల్లాల్లో పునరుద్ధరించిన 103 అమృత్ రైల్వే స్టేషన్లను ప్రధాని జాతికి అంకితం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాటు స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా.. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన అమృత్ రైల్వే స్టేషన్లు భారతీయ రైల్వేల చరిత్రలో సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నాయని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ప్రధాని ప్రారంభించిన అమృత్ స్టేషన్లలో మన రాష్ట్రంలోని సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ సహా తెలంగాణ రాష్ట్రంలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు, అదేవిధంగా రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాల్లోని రైల్వే స్టేషన్లు ఉన్నాయి. కాగా.. ఈ కార్యక్రమానికి ముందు ప్రధాన మంత్రి పలువురు విద్యార్థులతో ముచ్చటించారు. వారికి ఆటోగ్రాఫ్ ఇచ్చారు. అదేవిధంగా ఎగ్జిబిషన్‌ను తిలకించారు.



అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద పునరాభివృద్ధి చేసిన బేగంపేట కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్ల ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వేలో మహిళలు మాత్రమే నిర్వహించే మొట్టమొదటి రైల్వేస్టేషన్ బేగంపేట స్టేషన్ కావటం విశేషం. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వచ్చే ఏడాదిలో రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తవుతాయన్నారు. రాష్ట్రం లో రైల్వేల అభివృద్ధి పనులకు ఐదు వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్నామన్నారు. హైదరాబాద్ నుండి యదగిరిగుట్ట కు MMTS రెండోదశకు 400 కోట్ల రూపాయిలతో పనులు చేపట్టనునట్లు చెప్పారు. రైలు ప్రమాదాల నివారణ కోసం చేపట్టిన ''కవచ్ ప్రాజెక్టు'' కింద ఇప్పటికే రాష్ట్రంలో 600 కిలోమీటర్లు పూర్తయిందని, కొమరవల్లి రైలు స్టేషన్ ఈ ఏడాది దసరా నాటికి అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, ఘట్కేసర్ నుంచి యదగిరిగుట్ట వరకు MMTS రెండవ దశ సేవలను పొడిగించటానికి కేంద్రం చొరవ చూపటం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ మార్గంలోని ఇతర స్టేషన్ల ను కూడా అభివృద్ధి చేయాలని, అందుకు అవసరం అయిన పనులను వేగంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అంతకు ముందు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ జైన్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలను వివరించారు.






ఈ సందర్భంగా వరంగల్ రైల్వేస్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో  కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి  భూపతి శ్రీనివాస రాజు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి  శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్సీ  బస్వరాజు సారయ్య, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్, కాజీపేట రెండు రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ పథకంలో భాగంగా అభివృద్ధి కావటం శుభసూచ-కం అని అన్నారు.

## జహీరాబాద్ నియోజకవర్గంలో దాదాపు 500 కోట్ల రూపాయాల విలువైన అభివృద్ధి పనులు-

### CM రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ-తో కలిసి శంకుస్థాపన




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో దాదాపు 500 కోట్ల రూపాయాల విలువైన అభివృద్ధి పనులకు CM రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి శంకు-స్థాపన చేశారు. హుగ్గెల్లి చౌ-రస్తాలోని మహాత్మ బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి 65వ జాతీయ రహదారి నుంచి ఝరాసంగం నిమ్జ్ ప్రాజెక్టు వరకు 9.5 కిలోమీటర్ల మేర నిర్మించిన 4 లైన్ల రోడ్డు, మచ్నూర్ లో 11.8 ఎకరాల్లో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవనంతో పాటు జహీరాబాద్ రైల్వే బ్రిడ్జి ప్రారంభించారు. దీంతో పాటు 250 కోట్ల రూపాయలతో చేపట్ట-నున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బసవేశ్వరుడు సామాజిక న్యాయం కోసం కృషి చేసారని అన్నారు. బసవేశ్వ-రుడి స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బసవేశ్వరుడు ఇచ్చిన సందేశం ఆధారంగా  సామాజిక న్యాయం చేపట్టేందుకు కులగణన చేపట్టామన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం

కర్ణాటకలోని బెంగళూరులో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నారు. రాబోయే పదేళ్లకు సరిపడా విద్యుత్ అవసరాలు,

ఉత్పత్తిపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, పుదుచ్చేరి విద్యుత్ శాఖ మంత్రులు హాజరుకాగా, దృశ్య మాధ్యమ విధానంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాలొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులుతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని విద్యుత్ శాఖ తెలిపారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు.




## కలిసి పనిచేద్దాం.. రాష్ట్రాలకు ప్రధానమంత్రి పిలుపు

టీం ఇండియా తరహాలో ఒకే జట్టులా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే అసాధ్యమైన లక్ష్యమంటూ ఏదీ ఉండదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్ఘాటించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో శనివారం ఆయన నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశాన్ని.. 2047 నాటికి వికసిత భారత్ సాధనకు వికసిత రాష్ట్రాలు అనే ఇతివృత్తంతో నిర్వహించి, పలు అంశాలపై రాష్ట్రాలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను చూడాలనేది దేశంలో 140 కోట్ల మంది పౌరుల కల అని తెలిపారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందితే దేశం వికసిస్తుందని.. ప్రతి నగరాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేయడాన్ని మనం లక్ష్యంగా నిర్దేశించుకోవాలని ముఖ్యమంత్రులకు ప్రధానమంత్రి దిశానిర్దేశం చేశారు.



## 32.19 శాతం మేరకు పెరిగిన గుజరాత్‌లో మృగ రాజుల సంఖ్య

గుజరాత్‌లో మృగ రాజుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తెలిపారు. రాష్ట్రంలో 16వ సింహాల గణనను తాజాగా పూర్తి చేశారు. ఈ గణన ప్రకారం.. గుజరాత్‌లో సింహాల సంఖ్య 8వందల 91గా నమోదైంది. ఐదేళ్ల కిందట 2020లో చేపట్టిన సింహాల గణనతో పోల్చితే తాజాగా ఈ సంఖ్య 32.19 శాతం మేరకు పెరిగింది. ప్రాజెక్ట్ లయన్ పేరుతో చేపట్టిన మృగ రాజుల సంక్షరణ కార్యక్రమం కారణంగానే రాష్ట్రంలో సింహాల సంఖ్య పెరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. కాగా.. గుజరాత్‌లో సింహాల సంఖ్య పెరగడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. సింహాల సంరక్షణకు గుజరాత్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.



## ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో సుపరిపాలనపై సమావేశం

సుపరిపాలన అంశంపై చర్చించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశం ఆదివారం ఢిల్లీలో జరగనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఈ సమావేశంలో సుపరిపాలన అంశాలపై చర్చించనున్నారు. ఇందులో భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొననున్నారు. సమావేశంలో ప్రధానంగా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పరిపాలనా విధానాల గురించి చర్చిస్తారు.




2024 లో జరిగిన సమావేశం ఫొటో

## శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నీటి కేటాయింపులు

వేసవి నీటి అవసరాల దృష్ట్యా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణా నది యాజమాన్య బోర్డు నీటి కేటాయింపులు చేసింది. ఆంధ్రప్రదేశ్ కు 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు కేటాయిస్తూ ఈ మేరకు ఉత్తర్వు-లు జారీ చేసింది. శ్రీశైలంలో 800 అడుగులు,నాగార్జున సాగర్‌లో 505 అడుగుల వరకు నీటిని వి-నియోగించుకోవచ్చని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ అవసరాల కోసం సాగర్ కుడి కాల్వ నుంచి రోజుకు 5 వేల 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయిం-చింది. శ్రీశైలంలో జులై నెలాఖరు వరకు 800 అడుగుల కనీస మట్టం కొనసాగించాలని ఉత్తర్వు-ల్లో స్పష్టం చేసింది.

## సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ పునరుద్ధరణ




దేశంలోని రైల్వే స్టేషన్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపర-చడంతోపాటు ఆయా స్టేషన్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేం-దుకు ఉద్దేశించిన అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 103 రైల్వే స్టేషన్లను 11 వందల కోట్ల రూపాయలకు పైగా నిధులతో పునరుద్ధరించారు..దేశవ్యాప్తం-గా 86 జిల్లాల్లో ఉన్న ఈ అమృత్

స్టేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ప్రారంభించారు. వీటిలో మన రాష్ట్రంలోని సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ కు కూడా చోటు లభించింది.ఇటు ఆంధ్రప్రదేశ్....అటు తమిళనాడు సరిహద్దులో ఉన్న ఈ స్టేషన్ నుంచి 42 ఎక్స్ ప్రెస్ రైళ్లు, 28 EMU ట్రైన్స్ ప్రయాణం చేస్తుంటాయి. రోజుకి కనీసం 9వేల మందికి పైగా ప్రయాణిస్తుంటారు. భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం ISRO ఇక్కడికి 18 కిలోమీటర్లు... అలాగే ప్రసిద్ధ చెంగాలమ్మ ఆలయం ఈ ఊర్లోనే ఉండటం.... నేలపట్టు పక్షుల అభయారణ్యం, పులికాట్ సరస్సు ఇక్కడికి అతి సమీపంలో ఉండటంతో ఈ స్టేషన్ అభివృద్ధి పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి

## బస్తీలలో మెరుగైన సదుపాయాల కోసం నిధులు



హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం, ముఖ్యంగా బస్తీలలో మెరుగైన సదుపాయాల కోసం GHMC, వాటర్ వర్క్స్ విభాగాలకు సకాలంలో తగినన్ని నిధులు విడుదల చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ రోజు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పర్యటించిన కేంద్ర మంత్రి స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఖైరతాబాద్ శాసన సభ నియోజకవర్గంలోని బగ్గీ ఖానా బస్తీలో MP లాడ్స్ నిధులతో కొత్తగా చేపట్టిన కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. బస్తీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత BRS ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ బస్తీలలో పౌర సదుపాయాలను మెరుగుపరచటంలో పూర్తి నిర్లక్ష్యం చూపాయని విమర్శించారు. బస్తీల్లో పార్కులు, రహదారులు, తాగు నీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆక్షేపించారు. బస్తీ రోడ్ల సుందరీకరణపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం ముషీరాబాద్ నియోజక వర్గం గాంధీ నగర్ లో కూడా కిషన్ రెడ్డి పర్యటించారు.

## రాజధాని తైపీలో జరిగిన అథ్లెటిక్స్ ఓపెన్ లో భారత్ కు ఆరు బంగారు పతకాలు

.తైవాన్ రాజధాని తైపీలో జరిగిన అథ్లెటిక్స్ ఓపెన్ లో తెలుగు తేజం జ్యోతి యర్రాజీ మరోసారి తన సత్తాచాటింది. పోటీల ప్రారంభ రోజునే భారత్ ఆరు బంగారు పతకాలను తన ఖాతాలో వేసుకుంది. జ్యోతి యర్రాజీ మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణం సొంతం చేసుకుంది. ఆమె 12.99 సెకన్లలో లక్ష్యాన్ని

సాధించింది. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్‌లో జాతీయ రికార్డు గ్రహీత తేజస్ షిర్సే, మహిళల 1500 మీటర్ల పరుగుపందెంలో.. పూజ స్వర్ణాలు సాధించారు. కాగా పురుషుల ట్రిపుల్ జంప్ లో మరో ఆటగాడు అబ్దుల్లా అబూబక-ర్ స్వర్ణాన్ని సాధించాడు. అలాగే పురుషుల, మహిళల 100 మీటర్ల రిలేలోనూ భారత్ తన సామర్థ్యాన్ని చాటి మరో రెండు బంగారు పతకా-లను కైవసం చేసుకుంది.




జ్యోతి యర్రాజీ

## కాట్రా-శ్రీనగర్ మధ్య వందేభారత్ రైలు

జమ్మూ కశ్మీర్ లోని కాట్రా-శ్రీనగర్ మధ్య వందేభారత్ రైలు సేవలు ఈరోజు నుంచి అందుబాటులోకి వచ్చింది. చినాబ్ నదిపై నిర్మించిన ఈ రైల్వే వంతెన ప్రపంచంలోనే అతి ఎత్తైనది. కట్రా-శ్రీనగర్ వందేభారత్ జమ్మూ ప్రాంతాన్ని కశ్మీర్‌తో కలిపే తొలి రైలు ఇదే కావటం విశేషం.చినాబ్ నదిపై నిర్మించిన రైల్వే వంతెనపై తొలిసారిగా వందేభారత్ రైలు పరుగులు పెట్టింది.. ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంత ప్రజల్లో పండగ వాతావరణం నెలకొంది. ఈ ఉదయం నుంచే కాట్రా స్టేషన్లో ప్రయాణికుల రద్దీతో సందడి వాతావరణం కనిపించింది.





## ఆపరేషన్ సిందూర్ కు ఈ రోజుతో నెల రోజులు





ఉగ్రవాదులు , ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు ఈ రోజుతో నెల రోజులు కావస్తోంది. జమ్ము కశ్మీర్లోని పహల్గామ్ లో 26మంది పర్యాటకులు ఉగ్రదాడిలో మృతి చెందగా... ఇందుకు ప్రతిచర్యగా భారత్ ఆపరేషన్ సిందూర్ ను చేపట్టింది. ఆర్మీ, వాయు సేనల తరపున మహిళా అధికారులతో నడిపించిన ఈ ఆపరేషన్ ...నియంత్రణ రేఖ, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాదుల శిబిరాలను మట్టుబెట్టింది. భారత్ తన ఆయుధ సంపత్తి, త్రివిధ దళాల సత్తాను చాటింది. ఆపరేషన్ విజయవంతం కావడంతో యావద్దేశం హర్షాతిరేకాలు వ్యక్తం చేసింది...

## సరిహద్దు ఉగ్రవాదాన్ని భారతదేశం ఎంతమాత్రం సహించదు



సరిహద్దు ఉగ్రవాదాన్ని భారతదేశం ఎంతమాత్రం సహించదని పునరుద్ఘాటిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాసిన వ్యాసాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సామాజిక మాధ్యమంలో పంచుకున్నారు.భారతదేశంపై జరిగే ఏ దాడికైనా బలమైన సమాధానం ఉంటుందని, ఉగ్రవాదులకు, వారి నేరస్థులకు మధ్య ఎటువంటి తేడా చూపించబోమని రక్షణ మంత్రి స్పష్టం చేశారన్నారు . ఉగ్రవాదులకు, నేరస్థులకు మధ్య ఎటువంటి తేడా ఉండదని ప్రధాని పేర్కొన్నారు

## రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



దేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి ఈ రోజు. 1944, ఆగష్టు 20న జన్మించిన ఆయన.. భారతదేశ 6వ ప్రధానమంత్రిగా పనిచేశారు. 1984, అక్టోబరు 31న రాజీవ్ గాంధీ మాతృమూర్తి, దేశ ప్రధాని ఇందిరా గాంధీ మరణంతో రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యారు. 40 ఏళ్ల పిన్న వయసులోనే ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ.. 1991, మే 21వ తేదీన ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులోని శ్రీ పెరుంబదూరులో పర్యటించారు. ఆ సమయంలో శ్రీలంకకు చెందిన ఎల్‌టీటీఈ తీవ్రవాదుల మానవ బాంబు దాడిలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని మే 21న కేంద్ర ప్రభుత్వం జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తోంది. కాగా.. నేడు రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకుని కొత్త ఢిల్లీలోని వీర్ భూమిలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనాయకులు, లోక్‌సభలో విపక్ష నాయకులు రాహుల్ గాంధీ నివాళులర్పించారు..

## ఆంధ్ర ప్రదేశ్ కు నాలుగు కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వం



ఆంధ్ర ప్రదేశ్ కు నాలుగు కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.... కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్ర-

భుత్వం ముందుకొస్తోందన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పేర్కొన్నారు . కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు.

## దేశంలోని ఈశాన్య ప్రాంతం అభివృద్ధిలో ముందంజ

దేశంలోని ఈశాన్య ప్రాంతం అభివృద్ధిలో ముందంజలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలో ఈశాన్య ప్రాంతంలో పెట్టుబడులను కోసం ఏర్పాటు చేసిన "రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్" ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈశాన్య ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, రావణ వ్యవస్థను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఒకప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని కేవలం సరిహద్దు ప్రాంతం అని పిలిచేవారని, నేడు, ఆ ప్రాంతం దేశాభివృద్ధిలో ముందుదనిని పేర్కొన్నారు.




## మేజర్ మల్లా రాంగోపాల్‌నాయుడికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కీర్తిచక్ర పురస్కారం

శ్రీకాకుళానికి చెందిన మేజర్ మల్లా రాంగోపాల్‌నాయుడికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కీర్తిచక్ర పురస్కారాన్ని ప్రదానం చేసిన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు....అభినందనలు తెలిపారు. దేశ రక్షణ కోసం చూపిన ధైర్యానికి, నిస్వార్థ సేవకు ప్రతిష్టాత్మక కీర్తి చక్ర అవార్డును అందుకున్నారని కొనియాడారుశుక్రవారం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రాంగోపాల్‌నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు తెలుగు ప్రజలు గర్వించే లాగా కృషి చేసిన మేజర్ రామ్ గోపాల్ నాయుడిని ముఖ్యమంత్రి అభినందించారు.



## ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదు



ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని, అణు బెదిరింపులకు లొంగే ప్రసక్తే లేదని భారత విదేశాంగ శాఖ జైశంకర్ తేల్చిచెప్పారు. పాకిస్థాన్ ప్రేరేపిత సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు భారత్ అవలంబిస్తున్న నూతన విధానాలపై జర్మనీ అగ్ర నాయకత్వానికి వివరించారు. ఉగ్రవాదాన్ని ఏ దేశం కూడా సమర్థించదని, అన్ని దేశాలు ఖండించాయని ఆయన గుర్తుచేశారు. పహల్గామ్ దాడిని జర్మనీ కూడా తీవ్రంగా ఖండించిందని, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు తెలిపిందని జైశంకర్ పేర్కొన్నారు.

## భారత్ ను నిందించడం పాకిస్తాన్ కు అలవాటుగా మారింది



అంతర్గత సమస్యలన్నింటికీ భారత్ ను నిందించడం పాకిస్తాన్ కు అలవాటుగా మారిందని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఈరోజు పాకిస్థాన్ లోని ఖుజ్దార్ లో జరిగిన సంఘటనలో... భారత్ ప్రమేయం ఉందని పాక్ చేసిన నిరాధారమైన ఆరోపణలను భారత్ తిరస్కరిస్తుందని ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఇటువంటి సంఘటనల్లో జరిగిన ప్రాణ నష్టం పట్ల భారత్ సంతాపం వ్యక్తం చేస్తుందన్నారు. ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా ఖ్యాతి గడించిన పొరుగు దేశం.. తన సొంత వైఫల్యాలను దాచడానికి భారత్ ను నిందించడం పనిగా పెట్టుకుందని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ రైజింగ్ కు చేయూత నివ్వండి --- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**2028 కి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ను చూడాలనేది 140 కోట్ల మంది పౌరుల కల. ప్రతి రాష్ట్రం అభివృద్ధి

చెందితే దేశం వికసిస్తుంది. దాంతో పాటు ప్రతీ నగరాన్ని , నగర పాలికను , గ్రామాన్ని అభివృద్ధి చేయడాన్ని మనం లక్ష్యంగా నిర్దేశించుకోవాలి . దీనికి తగ్గట్టుగా మనం పాటుపడితే అభివృద్ధి చెందిన దేశాన్ని చూడడానికి 2047 వరకు నిరీక్షించాల్సిన అవసరం ఉండదని ఆశిస్తున్నా -- మోదీ .



'నేషన్ ఫస్ట్' --'పీపుల్ ఫస్ట్' అనే నినాదంతో అనే నినాదంతో మేం ముందుకెళ్తున్నాం. సబర్మతి రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ మాదిరిగా తెలంగాణ లోనూ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టాలనే ఆలోచన ఉంది. ఓ ఆర్ ఆర్ , ఆర్ ఆర్ ఆర్ ల మధ్య రేడియల్ రోడ్లు , రాష్ట్రంలో ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుంచి ఏపీ లోని మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకమవుతాయి ---

## సహకారం , భాగస్వామ్యం తెలంగాణకు అత్యంత అవసరం. --- సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్ పేరుతో తాము చేపట్టిన కార్య క్రమాలకు సహకరించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మన దేశం రాష్ట్రాల సమాఖ్య అని ... కేంద్రం సహాయ సహకారాలు లేకుండా రాష్ట్రాల ప్రగతి సాధ్య కాదని , రాష్ట్రంలో పేదల సంక్షేమం , సమగ్ర నూతన విధానాల రూపకల్పన , అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాల అభివృద్ధి , పారదర్శక , సుపరిపాలన లక్ష్యాల సాధనకు అత్యధిక ప్రాధాన్యత మిస్తామని తెలిపారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ మొదటి వరసలో నిలుస్తుందని మాట ఇస్తున్నామన్నారు. శనివారం ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీటి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

అలాగే సంక్షేమం , సుపరిపాలకు అత్యధిక ప్రాధాన్య మిస్తున్నామని 2047 నాటికీ మన దేశాన్ని సూపర్ పవర్ గా నిలబెట్టాలన్న మోడీ సంకల్పం స్వాగతించదగిందన్నారు. ' కేంద్ర ప్రభుత్వం 'వికసిత భారత్ ' ప్రణాళిక అభినందనీయమన్నారు.

## పాలీ హౌస్‌లో లిల్లీ పువ్వులను సాగు చేసిన సి.ఎస్.ఐ.ఆర్ శాస్త్రవేత్తలు



భారతదేశం సహా ప్రపంచవ్యాప్తంగా అలంకరణ పుష్పాలకు ఆదరణ పెరుగుతోంది. అదే కోవకు చెందిన లిలియం జాతి పుష్పం లిల్లీ. ఈ పూలు చూడ్డానికి ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా రైతులుకు స్వయం ఉపాధి మార్గంగా మారాయి. హిమాచల్ ప్రదేశ్ లోని పాలంపూర్ లో.. ఈ పువ్వులను వాణిజ్య పంటగా సాగు చేస్తున్నారు. అలంకరణ కోసం వాడే పూలలో అత్యధిక డిమాండ్ ఉన్న లిలియం.. ప్రపంచ మార్కెట్‌లో మొదటి 10 స్దానాలో ఒకటిగా ఉంది. సాధారణంగా చల్లని ప్రాంతాల్లో పెరిగే ఈ పువ్వులను.. సి.ఎస్.ఐ.ఆర్

శాస్త్రవేత్తలు హిమాలయ బయో టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ లో సాంకేతికతను ఉపయోగించి పాలీ హౌస్‌లోని వేడి వాతావరణంలో కూడా విజయవంతంగా సాగు చేశారు. రెండవ దశ పరిశోధనల తర్వాత రైతులకు లిలియం పువ్వుల సాగును ఫ్లోరికల్చర్ మిషన్ ద్వారా పంపిణీ చేశారు. మూడో దశలో లిలియం పువ్వు 45 రోజులలో రైతులకు అందుబాటులోకి వస్తుంది. ఒక లిలియం పువ్వు ధర మార్కెట్ లో నలభై రూపాయలకు పైగా ధర పలుకుతోంది. సుమారు పది లక్షల కంటే ఎక్కువ లిలియం పువ్వులను 4 హెక్టార్లలో సాగు చేయడం ద్వారా... 3 నుంచి 4 కోట్ల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు.

## అహ్మదాబాద్- ముంబై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు

గుజరాత్‌లోని అహ్మదాబాద్- మహారాష్ట్ర లోని ముంబై మధ్య బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భాగంగా ఉన్న వంతెన నిర్మాణంలో 3 వందల కిలో మీటర్ల మేరకు పనులు పూర్తయ్యాయని రైల్వే శాఖ మంత్రి ఆశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ నిర్మాణానికి సంబంధించిన ఓ వీడియోను ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. బుల్లెట్ రైలు కారిడార్ మొత్తం పొడవు 5వందల18.17 కిలో మీటర్లు. దేశంలోనే మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. ఈ ప్రాజెక్టు కోసం




లక్షా 8 వేల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నారు. 2021లో ప్రారంభమైన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు శర వేగంగా సాగుతున్నాయని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే అహ్మదాబాద్ నుంచి ముంబైకి 3 గంటల్లోనే చేరుకోవచ్చునని పేర్కొన్నారు. తొలి ట్రయల్‌ను 2028లో ప్రారంభించనున్నారు. ఈ రైలు గరిష్టంగా గంటకు 3వందల 30 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదని ఆయన వివరించారు.

## ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లాకు చెందిన షేక్ అజార్

ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని స్వస్థలానికి చేరుకున్న మహబూబాబాద్ జిల్లాకు చెందిన సైనికుడు షేక్ అజార్ కు ఈరోజు తెల్లవారుజామున పోలీసులు , బంధు మిత్రులు, అభిమానులు స్వాగతం పలికి సత్కరించారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రం లోని ముస్తఫానగర్ కు చెందిన షేక్ అజార్ 2016 సంవత్సరంలో సైన్యంలో చేరి సేవలు అందిస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైనందుకు భారతీయుడిగా గర్వ పడుతున్నానని ఆయన చెప్పారు.

## పాక్ అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదని ప్రధాని స్పష్టం

ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బికనేర్‌లో ఆయన మాట్లాడుతూ...ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదని ప్రధాని స్పష్టం చేశారు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవని... చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించేనని తెలిపారు. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశామన్నారు



## ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్


ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో ఈ రోజు జరిగిన భారీ ఎన్‌కౌంటర్ లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. మాధ్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో...భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ సమయంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ ధృవీకరించారు. మృతులలో సీపీఐ-మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నట్లు భద్రతా దళాలు ప్రకటించాయి



## దేశంలో అమలు చేస్తున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాలు

న్యూఢిల్లీలో, కేంద్ర హోం మరియు సహకార మంత్రి అమిత్ షా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుతో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మూడు కొత్త క్రిమినల్ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సన్నాహాలను సమీక్షించడం ఈ సమావేశం లక్ష్యం.
కొత్త క్రిమినల్ చట్టాలలో ఇవి ఉన్నాయి: ఇండియన్ జస్టిస్ కోడ్ (BNS) ఇండియన్ సివిల్ ప్రొటెక్షన్ కోడ్ (BNSS) ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (BSA) ఈ కొత్త చట్టాల ప్రధాన లక్ష్యాలు న్యాయం బాధితుల కేంద్రంగా చేయడం, చట్టపరమైన ప్రక్రియను సరళీకృతం చేయడం, డిజిటల్ ఆధారాలను అంగీకరించడం మరియు సామాజిక-సాంకేతిక మార్పులకు అనుగుణంగా చట్టాలను నవీకరించడం. అంతేకాకుండా, సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు వంటి ఆధునిక సవాళ్ల నుండి దేశాన్ని రక్షించడం మరియు రాజ్యాంగ హక్కులను బలోపేతం చేయడం కూడా వారి ప్రధాన లక్ష్యాలు. శీర్షిక: కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కొత్త క్రిమినల్ చట్టాలపై చర్చించారు

## దేశంలో కొత్త కోవిడ్ వేరియంట్లు -- ఇన్సాకాగ్




కరోనా వైరస్ గురించి పూర్తిగా మరచిపోతున్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా పట్టాన ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కోవిడ్ కొత్త వేరియంట్లు ఎన్ బీ 1. 8. , ఎల్ ఎఫ్. 7 లను భారత్ లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్ -కోవ్ -2 జీనో మిక్స్ కన్సార్టి-యం (INS ACOG) శనివారం వెల్లడించింది. ఎన్ బీ 1.8.1. రకం కేసు ఏప్రిల్ లో .. ఎల్ ఎఫ్. 7. కు సంబంధించి నాలుగు కేసులు మే లో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్ లో నమోదయ్యాయి.

ఢిల్లీ , మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్ళలో మొదటిసారిగా ఢిల్లీ లో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నా-యి . దాంతో ప్రభుత్వాలు అన్ని ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ ... తీవ్రత ఎక్కువగా లేదని, అయినా అప్రమత్తంగా ఉంటూ పరీక్షలను పర్యవేక్షిస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది.

ఇటీవల కాలంలో ఆసియా ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయిలాండ్, తో పాటు చైనా లోనూ కోవిడ్ --19 విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి . వైరస్ వ్యాప్తికి జేఎన్1 వేరియంట్ , దాని ఉపకారణాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జ్వరం, ముక్కు కారడం, గొంతు నొప్పి, తల నొప్పి, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్యులు చెబుతున్నారు.

# నిరాడంబర వైయాకరణ పండితకవి డా. మాదిరాజు బ్రహ్మానందరావు



తుమ్మూరి రాంమోహన్ రావు

'నిండుకుండ తొణకదు' అని మనకు తెలుగులో ఒక సామెత. కొందరిని చూసినప్పుడే ఈ సామెత గుర్తుకు వస్తుంది. అలాంటి అరుదైన వ్యక్తుల్లో ఒకరు డా. మాదిరాజు బ్రహ్మానందరావు గారు. వరంగల్లు లోని విశ్వేశ్వర సంస్కృతాంధ్ర ఓరియంటల్ డిగ్రీ కళాశాలలో 1973 లో అధ్యాపకులుగా చేరి 2005 లో కళాశాల ప్రాంశుపాలురుగా ఉద్యోగ విరమణ చేసి ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తున్నారు. ఉద్యోగ విరమణ చేసారు కానీ సద్యోగ విరమణ మాత్రం చేయలేదు. రచనావ్యాసంగం నిరవధికంగా కొనసాగిస్తున్న వీరితో పరిచయం మిత్రుడు తాళ్లపెల్లి ద్వారానే అయినా ఫేస్బుక్ మాధ్యమం మా ఇరువురి నీ ఆత్మబంధువులుగా చేసింది. ఎన్నడూ వినని పదాలను వెతికి వాటిని పద్యాలలో పొదిగి పోస్టు చేయటం చాలా కాలం నుండి జరుగుతున్నది. అలా రాసిన పద్యాలు
వివరణలతో సహా వింటూ వుంటే చెబుతూ ఉంటా అనే పేరుతో 5 సంపుటాలుగా వెలువరించారు.



మనకు 'కొట్టిన పిండి' అనే నానుడి ఉన్నది. వీరికి వ్యాకరణం కొట్టిన పిండి. తెలుగులో గానీ, సంస్కృతంలో గానీ ఎన్ని వ్యాకరణ గ్రంథాలు వచ్చాయో అవి వీరి ఆకళింపులో ఉన్నాయి. వీరు కొన్ని ఉపయుక్త శుద్ధ వ్యాకరణ గ్రంథాలను కూడ వెలువరించారు. అందరూ పద్య ప్రక్రియను విషయపరంగా ఉపయోగిస్తే వీరు మాత్రం ప్రత్యేకంగా భాషా-విశేష విషయాలకే ఉపయోగిస్తున్నారు.

ఇప్పటి తరానికి తెలియకపోవచ్చుగానీ, 60 ఏళ్లకు కు ముందు పుట్టిన తెలుగువారి చెవుల్లో కాశీమజిలీ కథలు అనే పదం తప్పక పడి ఉంటుంది. అపూర్వ

చింతామణి, కాశీ మజిలీ కథలు వెనుకటి కాలం లో చదువరుల్ని వారి ఇండ్లలో తప్పక ఉండేది. ఆ కాశీమజిలీ కథలలోని కథాసంవిధానం పై ఎం.ఫిల్. చేసి, 19 వ శతాబ్దపు వచనకథా పరిశీలనము అన్న అంశం పై పిహెచ్. డి చేసారు.

మాదిరాజు బ్రహ్మానందరావుగారు యతి-ప్రాస, తెలుగు వ్యాకరణ వృత్తులు, తత్సమ పద నిరూపణ, ప్రత్యుక్తులూ ప్రహేళికలు వంటి వ్యాకరణ సంబంధమైన పుస్తకాలు వెలువరించారు. అలాగే తిన్నని కథ పరిశీలనము వంటి పరిశోధన గ్రంథము, రామచంద్రవిజయము, ఆనందవాణి ( పద్య కృతి) వ్యాసకౌముది పుస్తకాలు రచించి ప్రచురించారు.


వీరిదే మరో బృహత్కృతి 'ఆనంద నిలయుడు. ఇది అన్నమాచార్య కీర్తనలకు ప్రక్రియానువాదం .అంటే గేయరూపంలో వున్న కీర్తనలను సీసపద్యాలుగా అనుకృతీకరించారు బ్రహ్మానందరావు గారు. పద్మశ్రీ బిరుద విలసితులైన ప్రముఖ సంస్కృత పండిత కవి శ్రీభాష్యం విజయసారథిగారి జీవితం రచనల గురించి జీవన సారణి పుస్తకం ఒక మంచి ఆకరగ్రంథం. వీరి సంపాదకత్వంలో శ్రీ శ్రీభాష్యం విజయ సారథి కావ్య స్వర్ణోత్సవ సంచిక

విశ్వేశ్వర తరంగిణి-శైవ వాఙ్మయ వ్యాసావళి, తెలంగాణ సంస్కృత కవులు రచయితలు, తెలుగులో చారిత్రక కావ్యాలు మొదలైనవి వచ్చాయి.

తానొక కవిగా పండితునిగా గుర్తింపు పొందాలనే ఆశ కానీ ఆరాటం కానీ ఇసుమంత లేని వినయ శీల విద్యావేత్త. తనకు తెలిసినది నలుగురికి పంచడానికి నాకు లాగానే వీరికి కూడా ముఖపుస్తకం ఉపయోగపడుతున్నది.



నాకు తెలిసి ఏదైనా ప్రాచీన




కావ్య విశేషాల గురించి మనకు తక్షణం చెప్పగలవ్యక్తులలో ఏల్చూరి మురళీధరరావుగారు ఒకరైతే మాదిరాజు బ్రహ్మానందరావు గారు మరొకరు. వీరి వింటూ ఉంటే చెబుతూ ఉంటా పద్యాలకు నేను పద్యరూపం లో స్పందిస్తే ఆ స్పందనలను వారి క సంపుటిలో వేసుకున్నారు ఒక సంపుటికి నా చేత ముందుమాట రాయించారు. వారి సహృదయతకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. అలాగే నా దగ్గర లిఖిత రూపంలో ఉన్న అజ్ఞాతకవి మధురవాణి శతకపద్యాల కర్త గురించిన వివరాలను వారినుండి తెలుసుకోవడం జరిగింది.

వీరు తెలుగు ఎం.ఏ ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ పి.జి. సెంటర్ వరంగల్ లో

చేసారు. అప్పటికి కాకతీయ విశ్వ-విద్యాలయం ఏర్పడలేదు . ఏర్పడిన తరువాత ఎం.ఫిల్. పిహెచ్. డి
కే. యూ. నుండి చేసారు. కీ.శే. ఆచార్య బిరుదు రాజురామరాజు, కీ.శే. కేతవరపు రామకోటి శాస్త్రి, ఆచార్య కోవెల సుప్రసన్న, ఆచార్య మాదిరాజు రంగారావు వంటి గురువుల వద్ద వీరి విద్య వన్నెకెక్కింది.

77 ఏళ్ల వయసులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలోడనం చేసుకుని నిరంతరం పరిశ్రమిస్తూ భాషా విషయమైన కొత్త విషయాలను తెలియజెప్పాలని తాపత్రయపడు తుంటారు. వీరి సతీమణి వాణి గారు వారి ప్రయత్నానికి సంపూర్ణ సహకార మందించటం విశేషం. ఆయన అదృష్టం కూడా.

18-7-1948 న మోగులూరు (పూర్వ నైజాం రాష్ట్రం) లో మాదిరాజు హను మంతరావు విశాలాక్షి దంపతులకు జన్మించారు.

కుటుంబవివరాలు :

భార్య:మాదిరాజు వాణి M.A.Telugu (Gold Medalist





-K.U)

కుమారుడు: మాదిరాజు పవన్ కుమార్ M. F.A.( Master Of Finance & Acco untency ), M.B.A.(K.U)

కోడలు: మా ది రా జు అరుణమాధురి M.SC. (Mathematics) ప్రిన్సిపాల్ చైతన్యకాలేజి -ఉప్పల్

కుమార్తె: చిరువోలు పావని M.COM

అల్లుడు: చిరువోలు అరుణ్ కుమార్ B.E.సాఫ్ట్ వేర్ ఇంజనీర్ -అమెరికా (ఫ్లోరిడా)

కార్యనిర్వహణలో దక్షులైన వీరు ఉద్యోగ పరంగా బోర్డ్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ ( కాకతీయ యూనివర్సిటీ ) ఛైర్మన్ గా కొంతకాలం పని చేసారు. అలాగే కాకతీయ విశ్వవిద్యాలయం సంస్కృత భాష నిర్వహణ సభ్యులుగా కొంతకాలం, బోర్డ్ ఆఫ్ స్టడీస్ తెలుగు పి. జి .కోర్సెస్ సభ్యులుగా కొంతకాలం పని చేశారు.

సామాజిక పరంగా , జాతీయ సాహిత్య పరిషత్తు వ్యవస్థాపక సభ్యుల లో ఒకరైన వీరు వరంగల్ శాఖకు సంయుక్త కార్యదర్శిగా కొన్నినాళ్లు , అధ్యక్షులుగా కొన్నినాళ్లు సేవలందిం చారు . అలాగే గ్రంథాలయ మహాసభ, గ్రంథాలయ వజ్రోత్సవ కమిటీలకు సంయుక్త కార్య దర్శిగా పనిచేసారు. వీరు ప్రచారానికి దూరంగా ఉండటంతో నిశ్శబ్దంగా తన కర్తవ్య నిర్వహణలో మునిగిన వారు కావడంతో వీరి పాండి త్య ప్రభ ఎక్కువ మందికి తెలియదు. ఇటీవల తెలుగు విశ్వ విద్యాలయం నుండి కీర్తి పురస్కా రం పొందిన వీరు ఎన్నో ఉత్తమ పుర స్కారా లకు అర్హులు . కానీ వారి విద్యా వినయ సంపత్తే , వారి నిరాడంబర జీవన విధానమే వారికి గొప్ప ఆభూషలు. వారి నుండి తెలుగు భాషకు ఉప యుక్తమయ్యే మరిన్ని మంచి పుస్తకాలు రావాలని మనస్ఫూర్తి గా కోరుకుంటున్నాను.

# షడ్దర్శనాలు

**కీ. శే. వేమూరి నరసింహమూర్తి & వేమూరి వేంకటేశ్వరరావు**



**వేమూరి వేంకటేశ్వరరావు**

1. దర్శనాలు అంటే ఏమిటి?

మన దేశంలో ఇప్పుడు మనుగడలో ఉన్నదీ, బహుళ ప్రాచుర్యంలో ఉన్నది అయిన తత్త్వం వేదాంతం. తత్త్వశాస్త్రానికి ఇంగ్లీషు మాట "ఫిలాసఫీ." కానీ "ఫిలాసఫీ" కి తెలుగు మాట ఏమిటి అని అడిగితే "వేదాంతం" అనే చెబుతారు చాలా మంది. కానీ ఫిలాసఫీ అంటే వేదాంతం కాదు! అనేక రకాల ఫిలాసఫీలు (తత్త్వాలు) లో వేదాంత తత్త్వం ఒకటి. కానీ అది సంతరించుకున్న పలుకుబడి కారణంగా "ఫిలాసఫీ" కి "వేదాంతం" అనే అర్థం స్థిరపడి పోయింది!

ఇంతకీ వేదాంతం అంటే ఏమిటి? ఎందరో మహానుభావులు మన గడ్డపై వర్ధిల్లుతున్న సనాతన ధర్మంలోని ముఖ్య సూత్రాల సారాంశాన్ని సంగ్రహించి వేదాలలో చిట్టచివరి అధ్యాయాలుగా పొందుపరచేరు. ఆ జ్ఞాన సంపదనే మనం ఉపనిషత్తులు అనిన్నీ, ఉత్తర మీమాంస అనిన్నీ, వేదాంతం అనిన్నీ వ్యవహరిస్తున్నాము. ఈ వేదాంత తత్త్వంలో మళ్ళా చీలికలు ఉన్నాయి:అద్వైత వేదాంతం, ద్వైత వేదాంతం, విశిష్టాద్వైత వేదాంతం. ఇదొక మహా సముద్రం!

వేదాంత తత్త్వం సమగ్రంగా అర్థం అవ్వాలంటే మన దేశంలో వెల్లివిరిసిన అనేక తత్త్వాలని తులనాత్మకంగా అర్థం చేసుకోవాలి. ఈనాడు హిందూ మతం అని పిలవబడే సనాతన ధర్మానికి పునాదులు షడ్దర్శనాలులో కనిపిస్తాయి. సూత్రాల రూపంలో గంభీరంగా ఉన్న షడ్దర్శనాలు చదివి అర్థం చేసుకోవడం కష్టం. ఇవి అందరికీ అందుబాటులోకి రావాలని పెక్కురు వీటి మీద విస్తృతమైన వ్యాఖ్యానాలు, భాష్యాలు రాసేరు. వీటిలోని భావాల సారూప్యతని బట్టి వీటిని మూడు జోడీలుగా విభజించవచ్చు:

1. న్యాయ-వైశేషిక దర్శనాలు
2. సాంఖ్య-యోగ దర్శనాలు
3. పూర్వ మీమాంస-ఉత్తర మీమాంస దర్శనాలు.

దర్శనం అంటే ఒక దృక్పథం, ఒక పరిశీలన, ఒక viewpoint, a doxography, ఒక school of thought, ఒక interpretation. షడ్దర్శనాలు అనేవి ఆరు వాదాలు, ఆరు సంప్రదాయాలు, ఆరు దృక్పథాలు అని అర్థం చెప్పుకోవచ్చు. ఈ ఆరూ పూర్వాచారపరాయణమైన, సంప్రదాయబద్ధమైన దృక్పథాలే అయినప్పటికీ వీటి మధ్య పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలుండడమే కాకుండా, ఒకే దృక్పథంలో కూడా అంతర్గతంగా వ్యత్యాసలతో కూడిన అభిప్రాయాలు కనబడుతూ ఉంటాయి. "ఏనుగు-ఆరుగురు గుడ్డివాళ్లు" అనే బౌద్ధ కథలో అందరూ ఏనుగునే స్పర్శించి వర్ణిస్తారు; కానీ వారివారి అవగాహనలలో అదే ఏనుగు వారి వారి స్పర్శలకి వేర్వేరుగా గోచరిస్తుంది. అదే విధంగా, బ్రహ్మసత్యం (Ultimate Reality) ఒక్కటే అయినప్పటికీ అది వేర్వేరు దృక్పథాలలో వేర్వేరుగా గోచరించింది. కనుక దానిని అర్థం చేసుకోడానికి మార్గాలు వేర్వేరుగా మలచబడ్డాయి. గమ్యం ఒకటే, మార్గాలు వేర్వేరు!

ఈ అన్వేషణకి - బ్రహ్మసత్యాన్వేషణకి - ప్రేరణకారణం ఏమిటి? ఇక్కడ "సత్యం" అంటే ఈ సృష్టి ఆవిర్భావం వెనక ఉన్న "నిజం" అని మనం అర్థం చేసుకోవాలి. సత్ అంటే ఉండటం. చిత్ అంటే అలా ఉన్నట్లు తెలియడం. సత్యం అన్న పదం వాడుక లో 'నిజం ' అనే అర్థం లో వాడతాం. కానీ ఆధ్యాత్మిక పరిభాషలో "సత్యం" అంటే ఎల్లప్పుడూ మార్పు లేకుండా ఉండేది. దానినే "బ్రహ్మసత్యం" అంటున్నాం.

(ఇంకా ఉంది)

# సంకల్ప సూక్తం..

పాలకుర్తి రామమూర్తి



శుక్ల యజుర్వేదానికి సంబంధించిన ఈ సూక్తంలో 6 మంత్రాలు ఉన్నాయి. మూడుకాలాలలో శ్రద్ధగా ఈ సూక్తాన్ని పఠించడం వల్ల అంతర్మనస్సు జాగ్రతమై, చైతన్యశీలియై సంకల్పిత కార్యాన్ని సాకారం చేస్తుందనేది ఋషివాక్కు. సుప్తచేతనాత్మకమైన ఈ అంతర్మనస్సు జాగ్రతావస్థలో మనం ఇచ్చిన సూచనలను నిక్షిప్తం చేసుకొని వాటిని సాకారం చేసేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తుంది.

దార్శనికులైన భారతీయ ఋషిసంతతి జీవితాన్ని మహా యజ్ఞంగానూ, సృజింపబడిన ప్రతిదీ యజ్ఞవస్తువుగానూ పరిగణించింది. ఆ యజ్ఞం చక్కగా సాగి సమస్త లోకాలకూ కళ్యాణం జరగాలని ఆకాంక్షిస్తూ.. తమ సంకల్పాన్ని సాకారం చేసుకునేందుకు అవసరమైన మానవ ప్రయత్నం చేస్తూ, భగవంతుని అనుగ్రహానికై ప్రార్థించింది. పవిత్రత వ్యక్తిత్వంగా.. సహనం, క్షమలు లక్షణాలుగా సకల సృష్టీ సమరస భావనతో దీపించాలని భావించారు, ఋషులు.

అయితే.. ప్రపంచం అంతా ఆ భావనతో సాగుతున్నదా.. అంటే లేదనే సమాధానం. దేవతలు ఉన్న చోటే రాక్షసులూ ఉన్నారు. పరిపూర్ణమైన భగవంతుడు అనబడే అనంతచైతన్యం నుండి ఆవిష్కృతమైన సృష్టిలో మంచిచెడులు పరస్పరం ఆశ్రయించి ఉండేవే. మంచి ఉన్నచోటే చెడూ ఉన్నది. రెంటినీ సమన్వయం చేసుకుంటూ జీవితాన్ని రసమయం చేసుకోవాలని ప్రబోధించారు సామాజిక శాస్త్రవేత్తలైన ఋషులు.

ప్రతివ్యక్తీ జీవితంలో విజయం సాధించాలని, ఉన్న స్థానం నుండి ఉన్నతస్థానాన్ని పొందాలని భావిస్తాడు. దానినే సంకల్పం అందాము. ఆ సంకల్పం ఎంత బలంగా హృదయంలో నిలిస్తే దానిని సాధించే విధానం అంతగా స్ఫురిస్తుంది. అయితే నిత్య జీవితంలో మనం చేసే పొరపాట్లు మనం ఎదుర్కొనే పరాజయాలకు మూలకారణమౌతాయి.




(ఇంకా ఉంది)

# బ్రహ్మాఖండం



డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ

వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మాఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

21. వ.అధ్యాయం

లక్ష్మీతీర్థ ప్రశంస.

జటా తీర్థాన్ని సేవించిన తరువాత లక్ష్మీ తీర్థానికి వెళ్ళాలి. అక్కడ స్నానం చేస్తే కోరిన కోరికలుతీరుతాయి. దారిద్ర్యం పోతుంది.దుఃఖాలు నశిస్తాయి. సంపదలు అభివృద్ధి చెందుతాయి.

ఒక రోజున పాండవులను చూడడాలని శ్రీకృష్ణుడు ఇంద్రప్రస్థపురం వెళ్ళాడు. పాండవులు శ్రీకృష్ణుని ఆహ్వానించి, తీసుకు వచ్చారు. శ్రీకృష్ణుడు అక్కడ నెలరోజులు ఉన్నాడు. ఒక రోజున కృష్ణుని సమీపించి " మనుష్యులు ఏధర్మాన్ని ఆచరిస్తే సంపద కలుగుతుందో

చెప్పమని" ధర్మరాజు అడిగాడు. "ధర్మరాజా! గంధమాదన పర్వతం మీద లక్ష్మీతీర్ధం ఉంది. నీవు అక్కడ స్నానం చేయి. సంపదలు లభిస్తాయి. శత్రువులను జయిస్తావు" అని చెప్పాడు. ధర్మరాజు సోదరులను తీసుకొని, లక్ష్మీతీర్ధం వెళ్ళి అక్కడ స్నానం చేసాడు. తిరిగి ఇంద్రప్రస్థం వచ్చేసాడు.




కొన్ని రోజుల తరువాత ధర్మరాజు రాజసూయయాగంచేయాలని నిర్ణయించాడు. ఈ విషయం శ్రీకృష్ణునితో సంప్రదించాడు. " బావా! రాజసూయ యాగం చేయడం చాల కష్టం.వందల కొద్ది పదాతిదళాలు, ఏనుగులు, గుర్రాలు, సైన్యం ఉన్నవాడే ఈ యజ్ఞం చేయడానికి అర్హుడు. పదిదిక్కులను జయించాలి. ఓడిన రాజుల దగ్గర కప్పం వసూలు చేయాలి. ఆ ధనంతో యాగం చెయాలి. జాగ్రత్తగా ఆలోచించి రాజసూయం ప్రారంభించు" అని కృష్ణుడు హితవు పలికాడు. ధర్మ రాజు సోదరులను పిలిచి, " సోదరులారా! రాజసూయ యాగం చేయాలని నిర్ణయించుకున్నాను. రాజులందరిని జయించాలి, మీరు నాలుగు దిక్కులకు సైన్యాన్ని తీసుకొని వెళ్ళి రాజులను జయించి, ధనాన్ని తీసుకురండి. ఆ ధనంతో రాజసూయ యాగం చేస్తాను" అని ధర్మరాజు ఆజ్ఞాపించాడు.

భీమాదులు నాలుగు దిక్కులకు దిగ్విజయ యాత్రకు వెళ్ళారు. భీముడు శత భారముల బంగారాన్ని, అర్జునుడు సహస్ర భారముల బంగారాన్ని, నకులుడు శతభారముల బంగారాన్ని, లక్షకోటి భారముల బంగారాన్ని సహదేవుడు తీసుకు వచ్చి, ధర్మ రాజుకి ఇచ్చారు.ధర్మ రాజు ఆ బంగారాన్ని యధేచ్చగా బ్రాహ్మణులకు దానం చేసాడు. తమ్ములతో కలిసి రాజసూయ యాగం పూర్తి చేసాడు. ఈ విధంగా ధర్మరాజు లక్ష్మీ తీర్థాన్ని సేవించడం వలన సకల సంపదలు పొందాడు" అని సూతుడు శౌనకాది మునులకు చెప్పాడు.

ఈ అధ్యాయాన్ని చదివినా, విన్నా సకల భోగాలు కలుగుతాయి. ముక్తిని పొందుతారు.

స్కాందపురాణంలోని బ్రహ్మ ఖండంలో , సేతు మాహాత్మ్యంలో " లక్ష్మీతీర్ధ ప్రశంస" అను ఇరవై ఒకటవ అధ్యాయం సమాప్తం.

# జ్ఞాపకాల దొంతరలో

ఎలక్ట్రాన్



1937 డిసెంబరు నెలలో జన్మించిన నేను ఇంకా ఇలా బ్రతికి ఉన్నందుకు-నాకు తెలియని, తెలిసినా ఎలాగూ చేయని సహస్ర పూర్ణచంద్రోదయ దర్శనాల సంగతిని అటుంచి, ప్రపంచ వ్యాప్తంగా జరిగిన మహాయుద్ధాల గురించి తరగతి చరిత్ర పాఠ్యపుస్తకాలలో అరకొరగా పేరాలలో కుదించి అందించిన యుద్ధవిశేషాలను గురించి కొంత చదవడం, చదివినా అవగాహన లేకపోవడం జరిగింది. మా ఊరి వేంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాసపు సమయంలో తప్పక ఏర్పాటు చేయబడిన హరికథల్లో రామాయణ, మహాభారత, భాగవతాల్ని, తదితర పురాణ గాథల్ని విన్నప్పుడు ఆయా యుగాల్లో జరిగిన మహా సంగ్రామాలను గురించి తెలిసింది.

మనకి 1947 లో స్వాతంత్ర్యం వచ్చేసరికి నేను ఆరోతరగతి చదువుతున్నాను. అది ఏదో ఒక పండుగని అనుకోవడమే తప్ప అంతకు మించిన అవగాహన లేకపోయింది. ఆరోతరగతి నుంచి తొమ్మిదోతరగతిలోకి వచ్చేసరికి జాగ్రఫీ, చరిత్రలను కలిపేసి సోషల్ స్టడీ అని విద్యాబోధన జరిగింది. పాఠ్యాంశాల కూర్పులో భారతీయ చరిత్రను గురించి అశ్రద్ధ జరిగింది. ఉత్తరాన హిమాలయాలు, మిగిలిన మూడు దిశలలోనూ సముద్రం ఉండడంతో కట్టని గోడలమధ్య మన దేశం భద్రంగా ఉంటుందని, తొమ్మిదో తరగతి సోషల్ స్టడీస్ లో చెప్పడం జరిగింది! అయితే



అప్పటికే మన దేశంలో హిమాలయాల వాయువ్య లోయల్లోంచి లోంచి తురుష్కులు తమ బలగాలతో వచ్చి,దురాక్రమణ చేసి దేశంలోని అనేక ప్రాంతాలలో తమ సామ్రాజ్యాన్ని స్థాపించి, 800 ఏళ్ళు రక్తపాలనతో మతమార్పిడిలు చేసిన సంగతిని గురించి ఎవరూ వ్రాయలేదు. సముద్రమార్గాల ద్వారా పాశ్చాత్యదేశాలైన డచ్, ఫ్రాన్స్, ఆంగ్లేయులు వర్తకులుగా వచ్చి భారతీయుల సనాతన ధర్మనియతిని ఒక అలుసుగా తీసుకొని, కుటిలనీతితో ఆక్రమణలు కొనసాగించారు. ఆంగ్లేయులు భారతీయులలో విభజనలు సృష్టించి మొత్తం దేశాన్నిరెండువందల ఏళ్ళు పాలించి, దేశాన్ని కొల్లగట్టి, చివరగా దేశాన్ని రెండు ముక్కలుగా చేసి, మత ప్రాతిపదిక మీద పాకిస్తాన్ అనబడే దేశాన్ని సృష్టించి ఇరుదేశాలకీ 1947 ఆగస్టులో స్వాతంత్ర్యం ఇచ్చి, దోచిన చేతులను తుడుచుకొని పోయారు.

(ఇంకా ఉంది)

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ముడుంబై వేంకటాచార్యులు

## 10వ భాగం



ఒక రోజుస్వామి వారు ఒక బాలుడు రూపంలో అనంతాళ్వాన్ చెంతకు వచ్చి మిమ్ములను శ్రీ వేంకటేశ్వర స్వామి వారు పిలుస్తున్నారు అన్నాడు.దాంతో ఆళ్వాన్ స్వామి వారు కబుర్లు చెబుతుంటే స్వామి వారి దండ సరిగా కట్టలేక పోతున్నా అందు వల్ల నేను లేనని చెప్పమన్నారు. బాలుడు రూపంలో ఉన్న స్వామి అలాగేచెప్పనా అంటే ఆళ్వాన్ సరే అన్నారు . పూలమాలలు తీసుకుని స్వామి చెంతకు వెళితే నాకు అక్కరలేదు అని తల తిప్పేసు కున్నారుట.. ఈమాలలు తమకు అందించేది దాసుడు కాదు మాఆచార్యులు గా భావించండి. అని ఆళ్వాన్ అనగానే. స్వామి నేను పిలిచి నప్పుడు రావాలి లేదంటే ఈ కొండపై నుండి మిమ్ములను పంపేస్తాను.అంటే ఆళ్వాన్ నవ్వుతూ స్వామీ ఈకొండ వరాహ స్వామి వారిది గాన నన్ను తమరు పొమ్మని అనలేరు. అంతే కాదు మీరు రమ్మనమంటే నేను రాలేదు మాఆచార్యుల ఆదేశం తో మీ చెంతకు వచ్చాను.గాన పొమ్మన్నా నేను వెళ్ళను . మా స్వామి ఆదేశిస్తే వెళ్ళి పోతా అంటే స్వామి వారు ఆళ్వన్ నన్ను వదలి వెళ్ళి పోతారా అంటే ఆళ్వాన్ మాట్లాడుతూ మిమ్ములను వదిలి నాకు నేను గా వెళ్ళను అన్నారు . స్వామి ఆళ్వాన్ ఆచార్య భక్తికిఎంతో సంతోషించారు.

అనంతాళ్వాన్ తనతో మాట్లాడటానికి ఈ పువ్వులు అడ్డు వస్తున్నాయని శ్రీ వేంకటేశ్వర స్వామి వారు తనభార్య ను ఆళ్వాన్ తోట లోకి తీసుకుని వెళ్ళి అమ్మా వారి నుంచి కొంగు పట్టమని ఆతోట లో చెట్లకు ఉన్న పువ్వులన్నీ ఆమె చెంగు లోకి వచ్చే టట్లు చేసి పద వెళ్ళి పోదాం అన్నారు. అమ్మవారు ఈపువ్వులన్నీ మాల కట్టి మనకే ఇస్తున్నారు గా అంటే స్వామి నీకు తెలియదు పోదాం అన్నారు.అనంతాళ్వన్ తెల్లవారు ఝామున లేచి ప్రాధమిక కార్యక్రమాలు పూర్తిచేసుకుని పలమాలలు కట్టడం కోసం పూలతోట కు వెళ్ళిచెట్లవైపు చూస్తే ఒక్కపువ్వు కూడా లేదు. చెట్ల పూలు ఎవరో దొంగిలించి ఉంటారని భావించి ఈరోజు స్వామి వారికిఒక్కపూవ్వు కూడా ఇవ్వలేక పోయాను,. మా ఆచార్యుల వారి మాట నెరవేర్చలేక పోయానని అనంతాళ్వాన్ భాధపడుతూ ఆరోజు భోజనం చేయకూడదని నిశ్చయించుకుని పువ్వుల దొంగను పట్టు కోవాలని తోట లో నే ఉండి మొక్కల చుట్టూ నీళ్ళు నిలవడానికి గుంటలు తవ్వుతూ ,కలుపు మొక్కలు తీసి వేస్తూ తోటను అందం గా తీర్చి దిద్దుతూ పనిమీదే దృష్టి పెట్టిన కారణంగా చీకటి పడిన విషయం కూడా తాను గమనించ లేదు. పండు వెన్నెల కారణంగా దీపకాంతి తో వెన్నెల కాంతి పోటీ పడు తున్నట్లు ఉంది . ఆకారణం గా దీపం అవసరం లేకుండా అనంతాళ్వాన్ తన తోట పనులలో తానుఉంటూ పూల దొంగను పట్టుకోవాలన్న పట్టుదలతో ఇతరులకు కనిపించకుండా దాగి పని చేసుకుంటూ ఉన్నాడు. ఇంతలో శ్రీ వేంకటేశ్వర స్వామి అమ్మ వారు మానవ రూపం లో తోట లోకి వచ్చి పువ్వులు కొయ్యడానికి చెయ్య వేశారు అంతే...

(ఇంకా ఉంది)

# అహోబిలం



డా॥కె.రామానందం

శ్రీ నృసింహావతారం స్వామి వారి దివ్య క్షేత్రాలు

108 దివ్య తిరుపతులలో రెండు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. మొదటిది తిరుమల, రెండవది అహోబిలం. ఇది కాక తొమ్మిది నారసింహ రూపాలు ఒక్క-చోట నెలకొన్న ఏకైక క్షేత్రం కూడా అహోబిలమే. తొమ్మిది మంది నృశింహమూర్తులను సేవిస్తే నవగ్రహదోషాలు తొ-లిగిపోతాయి. శ్రీ మహావిష్ణు-వు నృసింహునిగా అవతరించి హిరణ్యకశిపుని కృతయుగం-లో సంహరించి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించాడు. హి-రణ్యాక్షుని, హిరణ్యకశిపుణ్ణి వధించిన ప్రాంతం అహోబిలం కావడం ఓ విశేషం. ఈ కొండపైకి వెళ్లే కొలది హిర-ణ్యకశిపుని కోట, ప్రహ్లాదుడు చదువుకున్న ప్రదేశం, ప్రహ్లాదు-ని పలక, మహా విష్ణువు స్థంభాన్ని చీల్చుకుని వచ్చిన ప్రదేశం, హిర-ణ్యకశిపుని సంహరించిన తర్వాత స్వామి చేతులు కడుక్కున్న ప్రదేశం (ఎర్రని రాళ్ళు), కొండపై నుండి ప్రహ్లాదుని విసిరేస్తే స్వామి రక్షించిన ప్రదేశం అంటూ ఎన్నో విశేషాలు తిలకించవచ్చును.

అహోబిల ఆలయం రెండు కొండల మధ్య ఉంటుంది. ఆ రెండు కొండలను వేదాద్రి, గరు-డాద్రి అనే పేర్లతో పిలుచుకుంటా-రు. ఆలయం తూర్పు ముఖంగా ఉంది. ప్రధాన క్షేత్రంలోని



నదిపేరు `భవనాశని. అంటే పా-పనాశని. ఈ నది జలాన్ని స్వామి-వారి పూజల నిమిత్తం ఉపయోగి-స్తారు. ఈ స్వామివారి సమక్షంలో పవిత్రమైన కుండం ఉన్నది. ఆ కుండం ఎదుటనే గుహలో స్వా-మివారున్నారు. గుహలో ఉన్నారు కావున ఆయనను అహోబిల నరసింహస్వామి అయినారు. గర్భాలయం గురించి చెప్పాలం-టే అదో సహజసిద్ధమైన గుహ. దానినే గర్భాలయంగా మార్చారు. స్వామివారు ఉత్తరాభిముఖంగా సద్యోముక్తి ప్రదాయకుడై దర్శన-మిసారు. హిరణ్యకశిపుణ్ణి తొడపై ఉంచుకుని వక్ష స్థలాన్ని రెండుగా చీలుస్తున్నట్లు ఉగ్రమూర్తిగా కా-నవస్తారు. స్వామివారి ఎదురుగా నమస్కార భంగిమలో ప్రహ్లా-దుడు దర్శనమిస్తారు. ఎడమ వైపున చెంచులక్ష్మి దర్శనమి-స్తుంది. అమ్మవారి వద్ద ఆదిశం-కరులు సుదర్శన యంత్రాన్ని ప్ర-తిష్టించారు.

(ఇంకా ఉంది)

# మధుర స్వప్నం

ఉషారాం



వసుధా నీతో పెళ్ళికొడుకు ఏదో మాట్లాడతారట. పెరటి లోకి వెళ్ళండి అమ్మ అన్నారు నాన్నగారు. తనకి చాలా కంగారు అనిపించింది. చెమటలు పోస్తున్నాయి. నెమ్మదిగా పెరట్లోకి వెళ్ళింది. అక్కడ ఉన్న బెంచ్ మీద కూర్చున్నారు శ్యామ్.

తను రాగానే కూర్చోండి పర్వాలేదు అన్నారు. తను సిగ్గుతో అటు చివరి బెంచి మీద కూర్చుంది. నవ్వుకుంటూ అతను దగ్గరికి జరిగి ఏవండీ మీరు నాకు చాలా నచ్చారు. మరి నేను మీకు నచ్చానా. ఏదో సామాన్య జీతగాడిని.

మిమ్మల్ని ప్రేమగా చూసుకుంటానని మాత్రమే చెప్పగలను. వసుధగారు మీరు నాకు బాగా నచ్చారు. మీ మాట తీరు, కట్టు బొట్టు బాగున్నాయి.

మీకు తెలియకుండా మిమ్మల్ని మూడు నెలల క్రితం రెండు మూడు సార్లు వేంకటే శ్వర స్వామి గుడిలో చూశాను. నేను 5 అంకెల జీతం వాడిని. ఎక్కువ ఆడంబరాలు నాకు ఇష్టం ఉండవు. మధ్య తరగతి కుటుంబీకుడ్ని. నాన్న గారికి పెన్షన్ వస్తుంది. మాకు కుటుంబ సమస్యలు ఏమి లేవు. మా ఊళ్లో రెండు వాటాలు ఇల్లు ఉంది. ఒకదాంట్లో అన్నయ్య శ్రీరామ్, వదిన ఇద్దరు పిల్లలతో ఉంటాడు.

ఇంకో వాటా అద్దెకిచ్చాము. నాన్నగారు వాళ్ళు ఎప్పుడైనా వెళ్లి వస్తారు. ప్రస్తుతం అమ్మ నాన్న ఆరోగ్యంగానే ఉన్నారు. మీకు ఇష్టమైతే ఉద్యోగం చేసుకోవచ్చు. లేదంటే ఇంటి పనిలో అమ్మకు సాయం చేయొచ్చు. నేను మీకు నచ్చానా అన్నాడు శ్యామ్. మీరు ఏదో ఒకటి మాట్లాడితే మీ గొంతు వినాలని ఉంది అన్నాడు. అతని మాటలు, నవ్వుతున్న కళ్ళు తనకు నచ్చాయి. తన కోటేరు వేసిన ముక్కు, నొక్కుల జుట్టు, బాగా తెలుపు కాకుండా నలుపు కాకుండా ఉన్న తన రంగు, మాట్లాడే తీరు బాగా నచ్చాయి.

వసుధ తలవంచుకొని, సిగ్గుపడుతూ మీరు నాకు నచ్చారు అంది.

శ్యామ్ కళ్ళల్లో వెలుగును గమనించింది. లోపలికి వెళ్ళాక పెద్దవాళ్లతో అంగీకారం తెలపడంతో. మాఘమాసంలో తమ పెళ్లి అయ్యింది.

తమ పెళ్ళిలో కూడా పెద్దగా పేచీలవి లేకుండానే జరిగింది.

నాన్నగారు చాలా బాగా మర్యాదలవి చేసి, లాంఛనాలు ఇచ్చారు. అప్పగింతలప్పుడు మటుకు కంటనీరు బయటికి రాకుండా చాలా కష్టపడింది.

ఎందుకంటే తాను ఏడిస్తే అమ్మ అసలు తట్టుకోలేదు. నాన్నగారు కనపడటం లేదు కానీ మనసులో బెంగ మొహంలో దాచలేకపోతున్నారు. చెల్లెలు, తమ్ముడు దిగులుగా చూస్తున్నారు. ఎవరు కనిపెట్టారో కానీ మన ఈ సాంప్రదాయం చాలా బాధాకరమైన ది. అత్తవారింటికి వెళ్ళాక తొలిరాత్రి శ్యామ్ మాట్లాడుతూ నీవు నన్ను ఒక స్నేహితుడిగా భావించి నీ మనసులో మాట చెప్పు. అమ్మ వాళ్ళ ఇంటికి వెళ్లాలంటే నేనేమీ అభ్యంతరం చెప్పను. మా చెల్లి స్థానాన్ని నువ్వు భర్తీ చేయాలని కోరుకుంటున్నా. ఇదివరకు అంత ఓపిక లేకపోయినా పనులన్నీ తొందరగా చేయాలని చేస్తుంది. అమ్మ ఆరాటాన్ని నేను గమనిస్తూ ఉంటాను. కంగారు పడొద్దు అంటే నా మాట వినదు. శ్యామ్ చెప్పిన మాట నిజమే.

అత్తగారు ఉదయం 5 గంటలకే లేస్తారు. కాఫీ తాగి, స్నానం చేసి, వంట పని మొదలు పెడతారు.

మావయ్యగారికి కాఫీ ఇచ్చి ,స్నానం చేసి వచ్చేటప్పటికి దేవుడి దగ్గర నీళ్లు పెట్టి, పూజకు పువ్వులు దీపారాధనకు సిద్ధం చేస్తారు. ఆయన పూజ అయ్యేసరికి ఫలహారం తయారుచేసి పెడతారు. తను వచ్చాక పువ్వులు కోయటం, పూజ దగ్గర సర్దడం, పనిమనిషి సంగతి చూసుకోవడం వగైరా పనులు చేయడం మొదలెట్టింది. శ్యామ్ అల్లరి వాడే. అత్తయ్య గారు చూడకుండా కొంటె పనులు చేస్తూ ఉంటాడు. అలాంటప్పుడు సర్దుబాటు చేసుకోవడంలో తత్తరు పడుతుంది.

(సశేషం)

# కవిత



## గజేంద్ర మోక్షము

ఆచార్య డా. శనగవరపు కృష్ణ మూర్తి శాస్త్రి

వ. అది యటులుండ

గున్నయేన్గులు స్వేచ్ఛగా గుంపులై తి
రుగుచు చిన్న నీటి మడుగుల్ త్రొక్కి బురద
చేసి కుంభస్థలములపై పోసు కొనుచు,
లేత చిగురుల మేయుచు, లేళ్ళ ను, పులు--27

లన్నడవి జంతువులను క్రూరముగ వాటి
దంతముల గ్రుచ్చి పీడించు దయయె లేక,
పండ్ల చెట్లకు నోళ్ళు రాపాడ బెట్టు ,
కుంజరములు కొండలను ఢీ కొనుచు పిండి--28

చేయు, పిల్ల చేష్టలు పెక్కు చేయు చుండె
యగ్గ జముల రేడు గజేంద్రుడనగ బడును
లెక్కకెక్కువై యడవిలో దిక్కు లన్ని
యాక్రమించి తిరుగు చుండె. నంత రాజు---29

మోహ వసుడై లలన గజంబులను గూడి
వెనక బడి యేన్గు గుంపుల వీడి పోయి
చిన్న పల్లములందు పచ్చికలు తోటి
చెలియలకు ప్రియముగ నంద చేయు, ప్రీతి---30

చెంది ప్రియురాండ్ర చెమటను చెవుల నూపి
సేద తీర్చు, పుష్పంబు లిచ్చి తన ప్రేమ
వెల్లడించు, కంఠంబులు ప్రీతి మీర
నిమురు, పృష్ట భాగము తాకు నెమ్మి యలర,---31

చేరి రతి క్రీడ లను సల్పు చిత్తమలరు
నటుల వన విహారంబున నలసి పోయి
యగ్గజేంద్రుని నిండు కుంభంబు లగని
యష్ట దిగ్గజ పత్నులు వంచె తలలు—32

సిగ్గు పడుచు కుచంబులన్ చీర కొంగు
లందు దాచు, నాతని ఠీవి కంద లేక
యతివలుతమ పాదంబుల నందెలండ
గాకొని యనుసరించుచు కదలు చుండె .—33

తొండపు సిరికి నోర్వక తొడల పెట్టు
కొనిరి యొడ్డాణ కాంతులు కురియు నట్లు,
దంతముల కాంతి కోర్వక తరుణులు చిరు
నవ్వులిడు చంద్ర కాంతుల నలమి నటుల,---34

యా గజేంద్రు వెనక దిగ్గజాంగనలు వి
రాళులై నడవగ గజరాజు గర్వ
పూరితుడగుచు వనమున పోవు చుండ
దారి దప్పి దప్పిక గొని దవ్వు నున్న--35

యొక సరోవరంబును గాంచి యుత్సు కంబు
విరియ నాసరోవరమును వేగముగ న
డచుచు చేరెను, స్వచ్ఛ జలమును గనియె
దిశల వ్యాపించు సౌగంధి దివ్య కమల --36

ములు, మలయ మారు తంబులు మోద మంద
చేయు, కలహంస రవములు చెవుల కింపు
చేయు, తామర తూడులు జిహ్వకు రుచి
దెలుపు, పంచేంద్రియములకు తృప్తి నిచ్చు--37

ప్రకృతి సౌందర్యముల మది పరవశించి
దుమికి మదపు టేన్గుల గుంపు దురుసు తనము
పెల్లుబికి సరోవరములో విచ్చల విడి
గా నవి కొలను మొత్తము కలియ తిరిగి ---38

(సశేషం)

# 'కె. విశ్వనాథ్' తో నా అంతరంగం



వేంకట రమ సోమయాజుల

కళాతపస్వి, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, ఒక ఋషి, ఒక గురువు అయిన కే. విశ్వనాథ్ గారికి నా భావ పుష్పాంజలి.
చిన్న పిల్లవాడిని ఆమెకు తోడుగా తీసుకెళ్ళింది. విద్యా, బుద్ధులు చెప్పి ప్రయోజకుడిని చేసింది. యుద్ధానికి సిద్ధం చేసి నవీన భారతాన్ని సృష్టించింది.



ఊరికి న్యాయం జరిగింది. అది ఎదిగిన మరియు పరిపక్వత చెందిన మనస్సు.
గంగాధరం విషయానికి వస్తే ఆత్మహత్య చేసుకున్నాడు. అపరిపక్వత ఉంది సమస్య పట్ల అవగాహన ఉంది. ఆలోచిస్తున్నప్పటికీ సమాధానం పొందలేక మథన పట్టాడు. మనసు మారింది అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి పోయింది.
అలాగే "సిరివెన్నెల" సినిమా విశ్లేషణకు వస్తే, ప్రేమ గుడ్డిదని చెప్పటానికే ఆ పాత్రకు కళ్ళు లేవా?
ప్రేమంటే? ప్రేమకు ఇచ్చిన నిర్వచనం అద్భుతం, అది ఒక స్పందన దానికి అవధులుగాని, గుణంగాని ఒక బంధం గాని పరిధిగాని, పరిమితి కానీ ఉండవు.
అలాగే నవ వసంతాన్ని నిత్యమూ ఆస్వాదించాలంటే అంతఃచక్షువులు మేల్కో

వాలి. జీవితంలో పవిత్రత ఉండాలి . అప్పుడది "సిరి" తో కూడిన "వెన్నెల" అవుతుంది.
ఈ చిత్రాలకు సంబంధించి విశ్వ నాథ్ గారు ఇచ్చిన వివరణ మళ్ళీ ఒక కొత్త దృష్టికోణంతో అర్థం చేసుకునేలా చేసింది.
మంచిని, చెడును సమ దృష్టితో చూడగలిగే ఒక ఋషి- తత్త్వం కనిపించింది.
పాత్రలన్నీ ఆయన సృష్టే కదా. "సూత్ర ధారులు" సినిమాలో సత్యనారాయణ పాత్రని సమర్థిస్తూ... జనం బలహీనతే సామంతులను తయార చేస్తుంది. బలహీనతలు తగ్గాలి అన్నట్లు చెప్పారు.
స్వాతి కిరణంలో మమ్మోట్టి పాత్రకు న్యాయం చేసారని చెబుతూ సంగీత విద్యాంసులు ఆ విధంగా ప్రవర్తించడంలో తప్పేముంది అన్నారు.
స్వర్ణ కమలంలో భానుప్రియ కళపై తాను చూపించిన వ్యతిరేకత సహజమే కదా. ముందు తన అవసరాలు ముఖ్యం, తరువాత ఆశయాలు, ఆ తరవాతే కళ అనుకోవడం సహజమే, ఆమెను అర్థం

చేసుకుని ఆమెకు కళపై ఆశక్తి కలిగించాలని వెంకటేష్ చేసిన ప్రయత్నం చాలా గొప్పది అన్నారు.
అరిషడ్ వర్గాలు (కామక్రోధ, లోభ మోహ మద మాత్సర్యాలు) మనిషిని ప్రభావితం చేస్తూ ఉంటాయి. వాటిని అధిగమించడానికి మనోబలం అవసరం. సంఘటన ఒకటి ఉంటుంది, స్పందించే విధానమే జీవితానికి మలుపును ఇస్తుంది.
కే విశ్వనాథ్ గారి చిరునవ్వు ఏదో చెబుతున్నట్లుగా అనిపిస్తుంది. ఈ ప్రపంచమనే నాటక వేదిక మీద అందరూ పాత్రధారులే, అందరూ సూత్రధారులే. ఈ ప్రపంచమనే వేదిక ఒక దృశ్యమైతే అందులో నా పాత్రకు నేనే ద్రష్టను.
ఎందరో మహానుభావులు అందరికి నా వందనములు.
వేంకట రమ సోమయాజుల

RNI No. TELTEL/2011/39497 JUNE 2025 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st June Date of Posting:8th June







జయ జయహే తెలంగాణ ! జననీ జయకేతనం !!
తెలంగాణ
రాష్ట్ర అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
మరుగున పడ్డ తెలంగాణ ఆకాంక్షలకు తిరిగి ప్రాణం పోస్తూ...
రాష్ట్ర భవిష్యత్తును పునర్నిర్మిస్తూ....
కవుల సేవలకు గౌరవం
తెలంగాణ కవులకు రూ.కోటి నగదు పురస్కార ప్రదానం
జూన్ 02, 2025, ఉ.09:00 గం॥
వేదిక: పరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్
అందరూ ఆహ్వానితులే..
రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం | మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ | 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు | రూ.21,666 కోట్ల రైతు రుణమాఫీ | బీసీలకు 42% రిజర్వేషన్లు
భూభారతి చట్టం | సన్నాలకు ₹500 బోనస్ | పంట నష్ట పరిహారం | రైతు భరోసా | ఇందిరమ్మ ఆత్మీయ భరోసా | ఇందిరా మహిళా శక్తి
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ | 200 యూనిట్ల ఉచిత కరెంటు | కులగణన | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం | ₹500కే గ్యాస్ సిలిండర్
| ₹10 లక్షల ఉచిత వైద్యం | ఏడాదిలో 59,000 ప్రభుత్వ ఉద్యోగాలు | రీజినల్ రింగ్ రోడ్ | వరంగల్ ఎయిర్ పోర్ట్ | మెట్రో ఫేజ్-2 | చెరువుల రక్షణకు హైడ్రా |
| ₹3 లక్షల కోట్ల పెట్టుబడులు | భారత్ ఫ్యూచర్ సిటీ | కొత్త రేషన్ కార్డులు | యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ | యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ |
| TS నుండి TG | రైతు నేస్తం | జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం | తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
జారీ చేసిన వారు : స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం
TELANGANA RISING 2047
ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం...